అపర భద్రాద్రి రాములోరికి
## పుష్పయాగం



2లో...

రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 33

సహర్

ఉ॥ 04 : 37




# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 10, ఏప్రిల్ 2023 16 పేజీలు


## ప్రభుత్వ ఉద్యోగులు
# పరేషాన్

- ప్రతి నెల 15 తేది లోపు వేతనాలు వస్తున్నాయి
- ఈఎంఐల గడువు దాటుతున్న వైనం
- బౌన్స్ అవుతున్న బ్యాంక్ చెక్కులు
- చెక్ బౌన్స్‌తో అధిక ఫెనాల్టి చెల్లిస్తున్న ఉద్యోగులు
- బ్యాంక్‌లో సిబిల్ స్కోర్ తగ్గి భవిష్యత్‌లో లోన్‌కై ఇబ్బందులు
- అప్పులు తెచ్చి జీవనం సాగిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు
- ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నపుడు 1 తేదిన వేతనాలు జమయ్యేవి

### నేటికి అందని వేతనాలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందంటే గతంలో ఎంతో సంతోషంతో ఆ కుటుంబం సంబరాలు చేసుకునేవారు. కానీ నేడు వేతనాలు రాక ఈఎంఐలు సకాలంలో చెల్లించక, అప్పులు తెచ్చి జీవనం సాగిస్తూ వేతనాలకై ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ, విశ్రాంతి ఉద్యోగులు ప్రతి నెల పరేషాన్ అవుతున్నా ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. కాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో ప్రతి నెల 1 తేది నాడు వేతనాలు బ్యాంక్‌ల ద్వారా వారి వారి అకౌంట్‌లలో జమయ్యేవి.



2 లో..



## మళ్లీ తెరపైకి వచ్చిన
# ఆర్ఎఫ్‌సిఎల్ సమస్య

- బాధితులకు ఇచ్చింది ఎంత, ఇవ్వాల్సింది ఎంత
- అసలు బాధితులు ఎందరో తేల్చండి
- మొత్తం మీద ఒక శ్వేత పత్రం ఇవ్వండి
- అఖిల పక్షం నాయకులను డిమాండ్ చేసిన వామపక్షాలు

2లో...

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారం ఉద్యోగాల కుంభ కోణం సమస్య మరో సారి తెరపైకి వచ్చింది. ఈ ఉద్యోగాల బాధితుల సమస్య పరిష్కారం కావడానికి దాదాపు సంవత్సర కాలం అవుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం, కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఆగస్టు 27వ తేదీ 2022 తేదీన ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుడు ముంజం హరీష్ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాక రామగుండం ఎమ్మెల్యే స్పందించి ఒక అఖిల పక్షం కమిటీని నియమించారు.

## మళ్లీ చెన్నమనేని రమేష్‌బాబుకే
# ఎమ్మెల్యే టిక్కెట్

- 100 సీట్లతో బారాస దే అధికారం
- ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్



8లో...

## రైతు బాగుంటేనే
# దేశాభివృద్ధి

16వ పేజీలో...

- కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్ పూర్తిచేస్తాం
- ఆత్మీయ సమ్మేళానికి విశేష స్పందన
- నూతన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం



**కోరుట్ల (మేడిపల్లి), ప్రభాతవార్త:** రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, దేశంలోనే రైతుల కోసం పరితపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌యని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

# మళ్లీ తెరపైకి వచ్చిన ఆర్ఎఫ్‌సిఎల్ సమస్య





మొదటి పేజి తురువాయి..

ఆ కమిటీ బాధితులకు న్యాయం చేయడం లేదని ఒక్కొక్కరు దాదాపుగా కమిటీ సభ్యులు అందరూ వైదొలిగినట్లు ప్రకటించారు. అసలు ఆ కమిటీ వేసాక సెప్టెంబర్ నెల 25వ తేదీన బాధితులకు అందరికీ పట్టణ ప్రముఖుల సమక్షంలో డబ్బులు బాధితులకు వాపస్ చెల్లించాలని నిర్ణయించారు. ఆ తరువాత వాయిదాల మీద వాయిదాలు వేశారు. అలాగే బాధితులకు వారిచ్చిన డబ్బులు వాప్ చెల్లించడానికి కొంత శాతం మినహాయించి ఇస్తామని ప్రకటించారు. ఆ మినహాయింపు కేవలం 45శాతం మాత్రమే బాధితులకు చెల్లించాలని నిర్ణయించారు. ఈ విషయంలో కూడా కొన్ని రాజకీయ పార్టీలు బహిరంగంగా కమిటీ నుంచి ప్రకటించారు. అసలు విషయం ఏమిటంటే ఇప్పటి వరకు ఆ రోజులలో ఎంత మంది నిరుద్యోగుల నుంచి ఎవరెవరు ఎంతెంత వసూలు చేశారు. అసలు ఎంత మంది నుంచి ఎంత మొత్తం వసూలు చేశారు. ఆ వసూలు చేసిన డబ్బులు ఏఏ సబ్ కాంట్రాక్టర్‌కు ఎంత డబ్బులు ఇచ్చారు. ఈ సబ్ కాంట్రాక్టర్లు ఎందరు ఎంత ఇచ్చారు. అసలు వసూలు చేసిన మధ్యవర్తులు ఎంత మంది ఖచ్చితమైన లెక్క కూడా ఇప్పటి వరకు తేల్చలేకపోవడం, అసలు కమిటీ ఏమి చేశారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు ఇప్పుడు అఖిల పక్షం కమిటీలో ఉన్న సభ్యులు ఎంత మంది, వారి జాబితా ప్రకటించాలని అంటున్నారు. ఈ విషయాలపై గత రెండు, మూడు రోజుల క్రితం ఒక వామపక్ష రాజకీయ కూటమి ఆక్షేపణ తెలిపింది. ఆ వామపక్ష కమిటీలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం బాధ్యులుకట్ట విశ్వనాథం, సిపిఐఎంఎల్ ప్రజా పంథా జిల్లా కమిటీ సభ్యులు జూపాక శ్రీనివాస్ ఉన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్యపై త్వరలో వామపక్ష కూటమి పక్షాన పట్టణంలో ఒక రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి పట్టణంలోని అన్ని వర్గాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిచి ఒక కార్యచరణ ప్రారంభిస్తామని కూడా ప్రకటించారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల కోసం ఏర్పడిన వామ పక్ష కూటమి పని చేస్తుందని బాధితులు ఎవరూ కూడా నిరాశ చెందకుండా ఉండాలని, వారికి న్యాయంగా రావాల్సిన డబ్బులు వారికి నయా పైసా పోకుండా తిరిగి వాపస్ చెల్లించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆ కమిటీ తెలిపారు. ఒక దశలో అఖిల పక్ష కమిటీ సభ్యులు 450 మంది బాధితులు ఉన్నారని, వారి నుంచి డబ్బులు వసూలు చేసిన వారు 76 మంది దళారులు ఉన్నారని, వారు కొంత మొత్తం కమీషన్ తీసుకున్నారని, అక్కడి నుంచి సబ్ కాంట్రాక్టర్లకు ఇచ్చింది ఎంత అసలు గుత్తేదారు దగ్గరికి డబ్బులు పోయే సరికి అసలులో సగం బయట బయటి ఖర్చు అయిందని, అందులో కొంత వరకు సైలెంట్ ఆపరేషన్ జరిగిందని, ఇదంతా ఒక కరపత్రం కూడా చేయిస్తామని బహిరంగంగా చెప్పిన మరో సిపిఐ ఎంఎల్ గ్రూప్ నాయకులు కూడా ఇప్పటి వరకు ఎలాంటి కరపత్రాలు పంపిణీ చేయకపోవడం వలన కూడా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సమస్యపై ఇప్పటికీ రెండు సార్లు సిపిఐ మావోయిస్టు పార్టీ పత్రికా ప్రకటనలు చేయకుండా కూడా మరో విధమైన చర్చలు జరుగుతున్నాయి. ఏది ఏమైనా ఈ ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్య పరిష్కారం చేసి, ఈ ప్రాంతంలో ఎలాంటి విపత్కర సంఘటనలు జరగకుండా తగిన విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రముఖులు, పరిశీలకులు భావిస్తున్నారు.

## అపర భద్రాద్రి రాములోరికి పుష్పయాగం

మొదటి పేజి తురువాయి..





**ప్రభాతవార్త, ఇల్లందకుంట :** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మార్చి 28 నుండి ఏప్రిల్ 9 వరకు జరుగు బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం పుష్పయాగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు రామాచార్యులు, వంశీధరాచార్యులచే అష్టోత్తర శత కలశ అభిషేకాలనంతరం ఉత్సవ మూర్తులను భాజాభజంత్రీలు, మేళతాళాలు, పండితుల వేద మంత్రోచ్చరణల నడుమ పల్లకిలో కోనేరు వద్దకు తీసుకెళ్లి అవబృధ చక్రస్నాన ఘట్టాన్ని పూర్తిగావించి రాత్రి 7 గంటలకు పుష్పయాగం(నాఖబలి) కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత, సొసైటీ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, సురేందర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఈవో వెంకన్న, జూనియర్ అసిస్టెంట్లు మోహన్, రవి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు పరేషాన్

మొదటి పేజి తురువాయి..

కాగా తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మొదట వారం రోజులలో వేతనాలు పడుతుండేవి అనంత ఈ కుబేర్ అనే సిస్టంను ప్రారంభించినప్పటి నుండి రాష్ట్రంలో ప్రతి ఉద్యోగి వేతనాలు, జిఫిఎఫ్, సరెండర్, డిఎ, ఎరియల్స్, పిఆర్‌సి భకాయిలు, మెడికల్ రియాంబర్స్ మెంట్, టూర్ అలవెన్స్‌లు ఇతరాత్ర బిల్లులు సక్రమంగా రావడంలేదు. ప్రతి ప్రభుత్వ శాఖ నుండి ప్రతి ఉద్యోగి బిల్లులు ప్రతి నెల 20 నుండి 25 తారికు లోపు జీతాల బిల్లులు, ఇతరత్ర సప్లమెంటరీ బిల్స్ ప్రతి నెల 11 నుండి 20 వరకు ట్రెజరీలకు అందజేస్తుంటారు. తదుపరి అబిల్లులను ట్రెజరి అధికారులు సిస్టంలో నమోదు చేసి టోకెన్ ఇచ్చి బిల్లులు పాస్ చేస్తారు. ఇట్టి టోకెన్ నెంబర్ తేది సమాచారం (ఐఎఫ్ఎంఐఎస్) ద్వారా ప్రతి ఉద్యోగి ఫోన్ కు సమాచారం వెల్లుతుంది. ఇట్టి విషయం ఈ కుభేర్‌కు డిడిఓ అకౌంట్ నంబర్, టోకెన్ నెంబర్ అమౌంట్ ఈ కుభేర్‌లో నమోదు అవుతుంది. తదుపరి ఇట్టి బిల్లులు సంబందించిన డబ్బులు ఈ కుభేర్ ద్వారా ప్రతి ఉద్యోగి వారి వారి బ్యాంక్ అకౌంట్ లలో జమ అవుతాయి. కాగా ఈ కుభేర్ ప్రారంభించినప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారి గా వేతనాలు అందజేస్తున్నారు. నేపథ్యంలో ప్రభుత్వం ద్వార పన్నుల రూపంలో ఈ కుభేర్‌లో జమైన డబ్బులను మొదటగా హైద్రాబాద్ జిల్లాలో ని ఉద్యోగులకు 1 నుండి 5 తేది లోపు వేతనాలు జమ అవుతుంటాయి. ప్రతి జిల్లాలకు వేతనాలు వేయాలంటే ప్రభుత్వం ద్వార వచ్చే పన్నులు ఈ కుభేర్‌లో డబ్బులు జమ అయినంక తరువాతనే జిల్లాల వారిగా ఉద్యోగులకు వేతనాలు అందుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాలకు ప్రతి నెల ఉద్యోగులకు 10 నుండి 15 తేది వరకు వేతనాలు అందడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా అనేక మంది ఉద్యోగులు మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పిఆర్‌సి ఎరియాల్స్, డిఎ ఎరియల్స్, పార్ట్ ఫైనల్ లోన్స్, ఇతరాత్ర బిల్లులతో పాటు రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ రాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 18 వాయిదాలలో పిఆర్‌సి ఏరియల్స్ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించగా నేటి రెండు నుండి మూడు వాయిదాలలో పడడంతో ఉద్యోగులు తీవ్ర అందోళలన చెందుతున్నారు. పిఆర్‌సి, డిఎ ఏరియల్స్ 4డిఎలు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో విశ్రాంతి ఉద్యోగులు, వర్కింగ్ ఉద్యోగులు ఎప్పుడు ఎప్పుడు డిఎ, పిఆర్‌సి ఏరియల్స్ వస్తాయి అని ఎదురు చూస్తున్నారు. ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు బిల్లులు పెట్టుకోగా తక్కువగా అమౌంట్ ఉన్న బిల్లులు ఈ కుభేర్ నుండి ముందుగా అందజేస్తున్నారు. కాగా వేతనాలు ప్రతి నెల 10 నుండి 15 తేది వరకు పడక పోవడంతో కొన్ని శాఖల ఉద్యోగులు, రెండు, మూడు, నాలుగవ తరగతి ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు ఈ ఎంఐలు, ఇంటి అద్దెలు, కిరాణ సామాగ్రి, హస్పిటల్స్, స్కూల్, కాలేజి పీజులు, కుటుంబ ఖర్చులు, తదితర అవసరాలకు వేతనాలు సక్రమంగా రాక పోవడంతో అప్పులు చేసి వడ్డీలు కట్టలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు ఇంటి పై లోన్స్, వాహనాల లోన్స్ పర్సనల్ లోన్స్ తదితర లోన్స్ తీసుకోని అడ్వాన్స్ బ్యాంక్ చెక్కులు ఇవ్వడం జరుగుతుందని వేతనాలు ఆలస్యంగా రావడంతో చెక్కులు బౌన్స్ కావడంతో అధిక ఫైన్ లు కట్టి చెక్కులు క్లియర్ చేసుకుంటున్నామని దీంతో బ్యాంక్‌లో సివిల్ పోవడంతో భవిష్యత్తులో లోన్ తీసుకోవడానికి చాల ఇబ్బందులు ఎదురౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ కుభేర్ ద్వారా వేతనాల బిల్లులు, ఇతర బిల్లులు ప్రతి నెల 1 తేదిన వేతనాలు, ఇతర బిల్లులు చెల్లించే విదంగా ప్రభుత్వం పత్యేక చర్యలు చేపట్టాలని ఉద్యోగులను, విశ్రాంతి ఉద్యోగులను ఆదుకోవాలని కోరుతున్నారు.

**ఉమ్మడి రాష్ట్రంలో 1వ తారీఖు నాడే జీతాలు వచ్చేవి**

**నేడు ఈఎంఐ చెల్లించలేక బ్యాంకు సిబిల్ స్కోర్ పడిపోతుంది**

**యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పిఆర్‌టియు టిఎస్**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ప్రతినెల 1వ తేదినా వేతనాలు వస్తుండేవని, ప్రత్యేక తెలంగాణ వచ్చినాక మొదట వారం రోజులకు రాష్ట్రం మొత్తం పడుతుండేవి. తర్వాత రోజుకు మూడు జిల్లాల చొప్పున 3వ తారీఖు నుండి 15వ తారీఖు వరకు జిల్లాల వారిగా వేతనాలు వేయడంతో ఎవరికీ ఎప్పుడు పడుతున్నాయో తెలియడం లేదు. ప్రతినెల ఈఎంఐలు సరియైన సమయంలో కట్టడం లేదు. ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవుతున్నాయి. బ్యాంకులో అధిక పెనాల్టీ చెల్లించాల్సి వస్తుంది. దీంతో సిబిల్ స్కోర్ పడిపోవడంతో భవిష్యత్తులో బ్యాంకు రుణాలు పొందే పరిస్థితి లేకుండా ఉన్నదని అన్నారు. 1వ తారీఖు నాడు వేతనాలు అందజేయాలని కోరారు.

**వేతనాలు రాకపోవడంతో ఇంట్లో గొడవలు అవుతున్నాయి**

**దమ్మ స్వామి, ఆఫీస్ సబార్టినేట్ పివిసి అల్లీపూర్**



వేతనాలు సరైన సమయంలో రాకపోవడంతో నిత్యావసర సరుకులతో పాటు ఇతర అవసరాలకు డబ్బులు లేకపోవడంతో ఇంట్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వేతనాలు ఇప్పటికీ రాలేదని ఇంట్లో చెబితే కుటుంబ సభ్యులు నమ్మడం లేదని, దీంతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయని ప్రభుత్వ 1వ తేదినా వేతనాలు ఇవ్వాలని కోరుతున్నారు.

**రియంబర్స్మెంట్ బిల్లులు వెంటనే అందజేయాలి**

**హరి అశోక్ కుమార్, టి పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు జగిత్యాల**



రిటర్మెంట్ ఉద్యోగులకు సంబంధించిన రియంబర్మెంట్ బిల్లులు వెంటనే అందజేయాలని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం అందజేసే డిఎ, ఎరియల్స్, పిఆర్సీ, ఏరియల్స్ అందజేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం పెన్షనర్లకు అందజేసే సౌకర్యాలన్నింటినీ పరిష్కరించి, అందజేయడంతో పాటు 1వ తారీఖున అందజేయాలని పేర్కొన్నారు.

**డబ్బులు లేక నిత్యవసర సరుకులు, మందులు కొనడం ఇబ్బందిగా ఉంది.**

**సూరజ్ శివశంకర్, రిటైర్డ్ ఉద్యోగి**



రిటైర్డ్ ఉద్యోగులు పించను మీద ఆధార పడి జీవిస్తుంటారని, సమయానికి జీతం రాకపోవడంతో నిత్యవసర సరుకులు కొనడానికి, ఇంటి అద్దెలు కట్టడానికి, ఆసుపత్రికి వెళ్లడం, మందులు కొనుక్కోవడం డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. వృద్ధులు కాబట్టి అప్పులు చేద్దామన్నా డబ్బులు ఎవరు ఇవ్వడం లేదని విశ్రాంతి ఉద్యోగులకు ప్రభుత్వం అందజేసే బెనిఫిట్స్‌తో పాటు వేతనాలు 1వ తారీఖున అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

# బిఆర్ఎస్‌తోనే దేశంలో సంక్షేమం సాధ్యం

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ - గంగానగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి పాలనలో దేశ ప్రజలు అరిగోస పడుతున్నారని, తెలంగాణ తరహాలో సంక్షేమం బిఆర్ఎస్‌తోనే దేశంలో సాధ్యమవుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. గంగానగర్ బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం టి జంక్షన్ నుంచి గంగానగర్‌లోని కార్యక్రమ నిర్వహణ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమ్మేళనంలో వారు మాట్లాడుతూ దేశ హితంకు బిఆర్ఎస్ కట్టుబడి ఉందని, దేశ ప్రజల ఆకాంక్షల



మేరకే సిఎం కెసిఆర్ తెలంగాణలో అందిస్తున్న తరహాలో పాలన దేశంలో కూడా అందించాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని అన్నారు. పార్టీలో వర్గాలు, గ్రూపులు ఉండకుండా ఏకతాటిపైకి తీసుకు వచ్చి ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో సిఎం కెసిఆర్ పాలన ప్రజలకు అందేలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాకేష్, మూల విజయారెడ్డి, దాతు శ్రీనివాస్, వేగోలపు రమాదేవ శ్రీనివాస్, కలువల శిరీష సంజీవ్, జనగామ కవిత సరోజిని, కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచర్చిరెడ్డి, నాయకులు పిటి.స్వామి, అడ్డాల రామస్వామి, అచ్చ వేణు, జనగామ నర్సయ్య, తోకల రమేష్, జాహెద్ పాషా, వంగ వీరస్వామి, గంజి చక్రపాణి, అడబత్తుల మల్లేష్, కొయ్యడ సుధాకర్ గౌడ్, జనగామ చంద్రయ్య, తోకల రమేష్, జాహెద్ పాషా, వంగ వీరాస్వామి తదితరులున్నారు.

# ట్రస్మా ఒలంపియాడ్‌లో గాయత్రి విద్యార్థులకు రాష్ట్ర స్థాయి బహుమతులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ట్రస్మా ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సాట్)లో పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం కరీంనగర్‌లోని రంగినేని గార్డెన్స్‌లో నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించిన 7వ తరగతి విద్యార్థినీలు జి.లక్ష్మిప్రణతి, వి.విహిత, 9వ తరగతి విద్యార్థినీ పి.వర్షిణీలు, తృతీయ ర్యాంక్ సాధించిన 7వ తరగతికి చెందిన పి.హన్విత, కె.అక్షయ, 9వ తరగతికి చెందిన ఎం.శ్రీవర్ధన్‌లు, క్లాస్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన 5వ తరగతికి చెందిన చాట్ల శ్రీమాన్, జంగపల్లి సాత్విక, 6వ తరగతికి చెందిన కె.అరుష్‌లను చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, ట్రస్మా రాష్ట్ర



అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, సెక్రటరీ సిరిపురం సత్యనారాయణ, ఈ.అభ్యాస్, అకాడమీ ఫౌండర్ ఫణి పవన్ చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ వారిని అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్ తదితరులున్నారు.

# ఐఎన్‌టియుసి సెంట్రల్ కోర్ కమిటీ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని జనక్ భవన్లఓ ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన ఆదివారం యూనియన్ సెంట్రల్ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి మహాసభ నిర్వహణ, ఏరియాల వారీగా సభ్యత్వ నమోదు, జెబిసిసిఐ సమావేశంలో ఐఎన్‌టియుసి యూనియన్ నుంచి సమర్పించే డిమాండ్లపై, రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో యూనియన్ అనుసరించే వ్యూహాలపై, ఫిట్ స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయి వరకు సమగ్రమైన కమిటీల నిర్మాణం, క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు, రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఐఎన్‌టియుసి పాత్రపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు గుమ్మడి కుమారస్వామి, నర్సింహ రెడ్డి, త్యాగరాజన్, ధర్మపురి, శంకర్ రావు, శ్యామ్, జనరల్ సెక్రటరీలు లక్ష్మిపతి గౌడ్,కాంపల్లి సమ్మయ్య, నాయకులు వడ్డెపల్లి దాస్, నరేందర్, వికాస్ కుమార్, రాజేందర్, ఆరెపలిల్ల శ్రీనివాస్, పోచయ్య, సదానందం, రవీందర్ రెడ్డి, దేవి భూమయ్య, జాన్, అల్బర్ట్ తదితరులున్నారు.

# ములసాల, కొత్తపల్లిలో గడపగడపకు కాంగ్రెస్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆదివారం 21వ రోజు మండలంలోని ములసాల, కొత్తపల్లి రైల్వే గేట్ గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణా రావు ప్రజలను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మోడీ సర్కారు, రాష్ట్రంలోకెసిఆర్ సర్కారుల వైఫల్యాలను ఎండగడుతూ, గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ, మళ్లీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కడర్ల శ్రీనివాస్, మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్, కొత్తపల్లి సర్పంచ్ శీలారపు సత్యం, కట్కూరి సుధాకర్ రెడ్డి, ఆరె సంతోష్, పెరుక సంతోష్, ఎనగందుల రవి, బొంకూరి అవినాష్, అర్కుటి సంతోష్ యాదవ్, ఎంచర్ల తిరుమలేష్, ఎండి.సుకుర్, కలవేన సంపత్, కెక్కర్ల సతీష్, అనిల్, మిడిదొడ్డి వెంకటేష్, రాంమోహన్, అశోక్, ఓదెల, గన్నమనేని తిరుపతి రావు తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

# ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎన్ఎస్‌యుఐ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు పెనగొండ ప్రణయ్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రణయ్ మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలపై అలుపెరని పోరాటాలు, ఎన్ఎస్‌యుఐ చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు అండగా ఎన్ఎస్‌యుఐ నిలిచి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి పవన్, వసంత్ కుమార్, భగవాన్ రాజ్, సాయి, శ్రావణ్, మహేష్, నాగేందర్ తదితరులున్నారు.

# గ్రామాల్లో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి, గోపాయపల్లి గ్రామాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అనంత రెడ్డి, బిసి సెల్ ధర్మపురి, ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింగం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు గోపు కవిత శ్రీనివాస్, మంజూల సదయ్య, ఎంపిటిసిలు లక్ష్మి రాజేశం, గ్రామ అధ్యక్షులు,, పాలక వర్గం, బిఆర్ఎస్ అనుబంధ కమిటీ అధ్యక్షులు తదితరులున్నారు.

# ప్రపంచ తెలుగు సాహితీ బహ్మోత్సవాల్లో యాదాద్రి భజన సేవాసమితి సభ్యులు

*యాదగిరిగుట్ట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 9,10తేదీల్లో శ్రీ కళావేదిక ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం తిరుపతి మహంతి ఆడిటోరియంలో యాదాద్రి భజన సేవాసమితి సభ్యులు



పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సంధర్భంగా సేవా సమితి సభ్యులు పెండెం శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో యాదాద్రి సేవా సమితి సభ్యులు పాల్గొని భజనలు చేయడం చాలా సంతోషంగా ఉందని,ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయగిరి శ్రీనివాస్ గురుస్వామి, కళాసికం జగదీష్, కూరల సందీప్‌చారి, వల్లకాటి సురేష్,దొమ్మాట భాస్కర్, శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీలో రేషన్ బియ్యం కోటా యూనిట్‌కు ఆరు కిలోలు పంపిణీ

గుండాల (ప్రభాతవార్త):
ప్రజా పంపిణీ వ్యవస్థలో జరిగే రేషన్ బియ్యం కోటా పెరిగింది. మార్చి నెల నుంచి యూనిట్‌కు 6 కిలోల బియ్యం లబ్ధిదారులకు అందనున్నాయి. గతేడాది డిసెంబర్లు వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఆహార భద్రత కార్డులోని సభ్యుడి(యూనిట్)కి 10 కిలోల చొప్పున ఉచితంగా అందజేశారు. ఆహార భద్రత చట్టం ప్రకారం ఈ ఏడాది చివరి వరకు పొడిగించాలని కేంద్రం నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర సర్కారు వాటా కేటాయించలేదు. ఫలితంగా గత మూడు నెలలు(జనవరి, ఫిబ్రవరి, మార్చి) కేంద్రం కోటా 5 కిలోల చొప్పున మాత్రమే పంపిణీ చేశారు. మార్చి నెలలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద కిలో అందించేందుకు ముందుకు రావడంతో ఇరు సర్కారుల కోటా కలిపి యూనిట్‌కు ఆరు కిలోల బియ్యం ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలావుండగా జిల్లాలో బియ్యం నిల్వలు రేషన్ ఇప్పటికే దుకాణాలకు చేరగా పంపిణీ జరుగుతుంది. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ షాపుల పరిధిలో 2,16,994 ఆహార భద్రతా ఉండగా అందులో 6,61,350 యూనిట్లు కలిగి ఉన్నాయి. ఇందులో 13659 అంత్యోదయ కార్డులు ఉన్నాయి. ప్రస్తుతం వీరికి మాత్రమే కిలో పంచదార అందుతుంది. కాగా వచ్చే నెల నుంచి నిరుపేదలకు పోషక విలువలు అందించి వారిని ఆరోగ్యంగా ఉంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ప్రజా పంపిణీ ద్వారా మే నుంచి బలవర్ధక బియ్యం(పోర్టిఫైడ్ బాయిల్డ్ రైస్) ఇచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):



సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కృష్ణయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో 6వ వార్షికోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 11న భువనగిరిలోని రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జిల్లా 6వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు, గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించబడుతుందని గ్రామీణ వైద్యులు సమయపాలన పాటించి 10 గంటల వరకు భువనగిరికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు పెండెం రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కందిగట్ల లక్ష్మయ్య, మండల ఉపాధ్యక్షుడు బాలయ్య, గ్రామీణ వైద్యులు కళ్యాణం కృష్ణ, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలం కోసం 243వ రోజుకు చేరిన దీక్షలు

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ ఆదివారం 243వ రోజు చుట్టు ఉన్న గ్రామాల సమక్షంలో మహిళలు యువకులు పెద్దలు పాల్గొన్నారు. చల్లురిచిన్నపోచయ్య, ఎల్లగందుల శ్రీనివాస్, శ్యామలభాస్కర్, శెట్టి అశోక్, నేరాళ్ల భద్రయ్య, కటకం శ్రీనివాస్, బొడ్డు వెంకటేశం, కలకుంట్ల కొమురయ్య, గోళి కిరణ్, బొమ్మ నరేష్, బల్ల నరహరి, కటకం నగేష్, గోట్టి పాముల శ్రీనివాస్, బోగ వెంకటయ్య, కటకం గణేష్, కటకం శివ, గుర్రం సిద్దిరాములు, గొరెం కలసత్తయ్య, బిర్రు వెంకటేశం, శ్రీశైలం యాదవ్, కుందనపల్లి రాజు, లెల్లెపటి పాపిరెడ్డి, బందెల యాదగిరి, ఎదునూరి ప్రభాకర్, లెల్లపాటి నర్సిరెడ్డి, ఎస్‌కే.హుసేన్, గుజ్జ శ్రీనివాస్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

## అతివేగానికి ఒకరు బలి, మరొకరికి తీవ్ర గాయాలు

రాజాపేట (ప్రభాతవార్త):





మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధి చిర్యాల్ చౌరస్తాలో ఆదివారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో యాదాద్రి భువన గిరి జిల్లా రాజాపేట మండలం బసంతాపురంకు చెందిన ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పల్సర్ బైక్ ఏపీ 08 హెచ్‌ఈ 2226పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు భీమగాని వంశీ గౌడ్, సుమన్‌లు అతి వేగంతో వెళ్తుండగా బైక్ అదుపు తప్పి కల్వర్టును ఢీ కొట్టింది. ఘటన స్థలంలో వంశీ అక్కడికక్కడే మృతి చెందగా సుమన్‌కి తీవ్ర గాయాలు అ య్యాయి. చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కి పోలీసులు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు వంశీ, తీవ్ర గాయాలైన సుమన్‌ల స్వస్థలం యాదాద్రి భువనగిరి జిల్లా, రాజాపేట గ్రామం. అంబేద్కర్ నగర్ నుండి రాజాపేటకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది.

## ఉమ్మడి కమ్యూనిస్టుల మహాసభకు వెళ్లిన సీపీఐ, సీపీఎం నాయకులు

మోత్కూరు (ప్రభాతవార్త):



వామ పక్షాల ఐక్యంగా ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూనే, ప్రజా స్వామ్య వాదులను, లౌకిక వాదులను ఐక్యం చేసి, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ, మతోన్మాదంతో ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి, రాజకీయ లబ్ధిపొందాలనే బీజేపీని, తెలంగాణలో నివారించటమే లక్ష్యంగా సీపీఐ, సీపీఎం, వామపక్ష పార్టీలు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నాంపల్లి, హైదరాబాద్ నిర్వహించిన ఉమ్మడి ముఖ్యనాయకుల సమావేశానికి ఆదివారం సీపీఐ, సీపీయం మోత్కూరు మండల నాయకులు పయనమయ్యారు. వీరిలో సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి, సీపీఐ మండల కార్యదర్శి అన్నేపు వెంకట్, సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మోత్కూరు టౌన్ కార్యదర్శి పులకరం మల్లేశం, ఆత్మకూర్(ఎం) మండల కార్యదర్శి జెల్లి రాములు, రైతు సంఘం నాయకులు, జిట్ట రాములు, పైల్ల యాదిరెడ్డి, రాచకొండ రాములమ్మ, లక్ష్మీ నర్సయ్య, దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్యమ్మ, పైల రాంరెడ్డి, మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మోటకొండూరు (ప్రభాతవార్త):



మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కన్నల బిక్షపతి కుటుంబ సభ్యులను ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు సూధగాని హరిశంకర్ గౌడ్ పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో బీజేపీ కార్యకర్తలను అన్ని వేళలా అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల అధ్యక్షులు జొరుక ఎల్లేష్ ముదిరాజ్, జిల్లా నాయకులు పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, బబ్బూరి అశోక్, మండల కార్యదర్శులు యెల్లంల శ్రీధర్‌రెడ్డి, గాజుల బాలరాజు గౌడ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు అనంతుల పాండురంగా రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జ్ క్యాసగల్ల మహేందర్, బూత్ అధ్యక్షులు మల్లం కృష్ణ గౌడ్, నాయకులు సుదగాని ఉదయ్‌కిరణ్, బబ్బూరి బిక్షపతి గౌడ్, ఆలేటి నర్సింహులు, శిగ యాదగిరి, కొట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన యువకులు

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి రోజు ప్రజలందరికీ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజలకు దాహం తీర్చి తమ వంతు సహాయాన్ని అందించాలన్న ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాముల వెంకటేష్, పోతరాజు మహేష్, ఎరుకల శ్రీకాంత్, బద్రి సాయి, పాముల ప్రవీణ్, లోకుల అజయ్, పాములపర్తి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు ఉచిత గడ్డి జొన్నలు పంపిణీ

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం బేగంపేట, హనుమాన్ నగర్ పాల సొసైటీల పాడి రైతులకు ఆదివారం సొసైటీ అధ్యక్షులు తోట సత్తయ్య, నీల రమేష్‌ల ఆధ్వర్యంలో రాజాపేట డెయిరి మేనేజర్ రవీందర్ ఎన్‌డిడి తోట సత్తయ్య, నీల రమేష్‌ల ఆధ్వర్యంలో రాజాపేట డెయిరి మేనేజర్ రవీందర్ ఎన్‌డిడిబి ద్వారా వచ్చిన ఉచిత గడ్డి జొన్నలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, పాడి రైతులు ఎడ్ల భూపాల్‌రెడ్డి, ప్యాట రాజయ్య, మూల రమేష్ కర్నాకర్, కృష్ణ, టి.ఆంజనేయులు, అశోక్, బాలయ్య, బాలనర్సయ్య, కనకయ్య, వెంకటేష్, సూపర్‌వైజర్ రాములు, సొసైటీ సిబ్బంది బాలకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లు పంపిణీ

తుర్కపల్లి (ప్రభాతవార్త):
మండల కేంద్రంతోపాటు ములకలపల్లి, వెంకటాపూర్, మాల్యాపూర్ గ్రామాలలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఫౌండేషన్ ద్వారా ప్రజలకు వాటర్ క్యాన్లు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సున్నాయిల రఘు, మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రావుల శ్రీను, బాలు యాదవ్, కనకుంట్ల కృష్ణ, మాజీ సర్పంచ్ గోనె ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ, వెలిగల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితురాలికి ఆర్థిక సహాయం

వలిగొండ (ప్రభాతవార్త):
మండలంలో రేద్లరేపాక గ్రామానికి చెందిన కొమ్మల సరోజ అనారోగ్యానికి గురియై ఆసుపత్రి పాలుకాగా అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సోముల మల్లేశం, సిరికొండ జాంగీర్, హైమత్, నర్సింహకుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# నరేంధర్ సేవలు చిరస్మరణీయం

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

బండారి నరేంధర్ సేవలు చిరస్మరణీయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణంలోని ఎస్‌విఎల్‌ఆర్ గార్డెన్స్ లో ఇటీవల ఎమ్మెల్సీ కవితను ఆహ్వానిస్తూ జరిగిన ఊరేగింపులో డాన్స్ చేస్తూ గుండె పోటుకు గురై మరణించిన 33వ వార్డు కౌన్సిలర్ బండారి రజిని భర్త బిఆర్ఎస్ పార్టీ రైతు విభాగం పట్టణ అధ్యక్షుడు బండారి నరేంధర్ సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ



కార్యక్రమంలో టిబిసి జేఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్‌గా, రైతు విభాగం అధ్యక్షుడుగా అన్ని వర్గాల ప్రజలకు సేవలందించిన నరేంధర్ మరణం బిఆర్ఎస్ పార్టీకి,బిసి మున్నూరుకాపు వర్గాలకు తీరనిలోటు అని ఆయన ప్రజా సేవలను కొనియాడారు. సభలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,రోడ్డు రవాణా ఉన్నతాధికారి పుప్పాల శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్,పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్,టిఆర్ఎస్ పార్టీ పట్టణ నేతలు కూసరి అనిల్,సమిండ్ల శ్రీనివాస్,మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు కచ్చు లత,కార్యదర్శి కస్తూరి శ్రీమంజరి,మున్నూరుకాపు జిల్లా నేత పుప్పాల గంగాధర్,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి విజయ్,మున్సిపల్ కౌన్సిలర్లు,పట్టణ బిఆర్ఎస్ నాయకులు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా సహాయక బృందం వారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన మేడిపల్లి రమేష్ అనారోగ్య కారణాలతో హైదరాబాద్ ఎఐజి హస్పిటల్‌లో ఐసియులో చికిత్స పొందుతున్నాడు.గత 40 రోజుల నుండి ఇప్పటికీ రూ.10 లక్షలపైన ఖర్చు అయినాయి.చేతిలో డబ్బులు లేక ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు.విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా సహాయక బృందం వారి ఆధ్వర్యంలో రూ.5 వేలు రమేష్ భార్య వాణికి ఆసుపత్రిలో హైదరాబాద్‌లో ఉన్న గ్రూప్ సభ్యులు పరామర్శించి కొప్పెళ్ల సంజీవరెడ్డి,జప కిరణ్ గార్ల చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.వాణి మాట్లాడుతూ దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ముత్యాల పోచమ్మ దేవాలయంలో బిజెపి నాయకురాలు శ్రావణి పూజలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడ శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి దేవాలయంలో మున్నూరుకాపు యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకురాలు డా.భోగ శ్రావణి.ఈ సందర్భంగా డా.భోగ శ్రావణి మాట్లాడుతూ శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి కరుణాకటాక్షాలు దీవెనలు జగిత్యాల నియోజకవర్గం ప్రజలపైన ఎల్లవేళలా ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జంగిలి రవి,కొక్కు రవి, కొక్కు రాములు,పుప్పాల రెడ్డి,చిత్తారి శ్రీనివాస్, తారాబాయి, గంగస్వామి,పిట్ట రాజేష్,భారతపు మధు,ఠాకూర్‌చమన్ సింగ్, భారతపు రమేష్(వాటర్ ప్రూఫ్),కొక్కు ధరి (కిరాణం),జంగిలి ఓం ప్రకాష్, మున్నూరుకాపు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి విరాళం

బుగ్గారం,ప్రభాతవార్త :



బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామంలో జైభీమ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని విగ్రహ నిర్మాణానికి మాజీ సర్పంచ్ బలుగూరి రామారావు,శైలజ రూ.50 వేలు జైభీమ్ సంఘ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంటింటికి తెలుగుదేశం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి,తాల్ల ధర్మారం,మంగేల గ్రామాలలో జగిత్యాల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మహంకాళి రాజన్న ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు.2004 వరకు ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఈ 19 ఏండ్లలో,10 ఏండ్లలో కాంగ్రెస్ పాలనలో 9 యేండ్ల తెరాసా పాలనలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుని రాబోయే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకరండి అని చెప్పడం జరిగింది.ఆనాడు రూ.2 కే కిలో బియ్యం,జనతా వస్త్రాలు,పక్కా గృహాలు నిర్మాణం,33 శాతం మహిళలకు రిజర్వేషన్ స్థానిక సంస్థలలో ఆస్తిలో మహిళలకు సమానవాటా కల్పించిన పార్టీ టిడిపి.మొట్టమొదటి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు,ఔటర్ రింగు రోడ్డు నిర్మాణం,ఏక కాలంలో 1.70 లక్షలు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ.అంతర్ జాతీయ ఏర్ పోర్ట్ నిర్మాణం,ఐటీ రంగం అభివృద్ధి,జీనోమ్‌వాలి నిర్మాణం,పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు,మండలాల ఏర్పాటు రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందన్నారు.తదితర ఎన్నో ప్రజ ఉపయోగ కార్యక్రమాలు టిడిపి హాయంలో జరిగిన అన్నారు.ఈ కార్యక్రమంలో బత్తుల కొండయ్య,జిల్లా నాయకుడు ఎస్ విజయ్‌కుమార్,అడ్వకేట్ ఎస్ సంతోష్‌రావు,నక్క లక్ష్మణ్.ఓ భార్గవ్‌రామ్ బిసిసెల్ ప్రభాకర్‌లు పాల్గొన్నారు

# బోయినిపల్లిని కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా క్యాంప్ కార్యాలయంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ ను అదివారం తిమ్మాపూర్ మండల అంబేద్కర్ సంఘం నాయకులు కలిశారు.ఈ సందర్భంగా నాయకులు తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఉన్న మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ విషయమై ఆర్టీసీ చేస్తున్న మొండి వైఖరిని వారి దృష్టికి తీసుకపోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సంయుక్తంగా ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించి మహనీయు విగ్రహాల ఆవిష్కరణకు కృషి చేస్తానని హామీ యిచ్చారు.ఈ కార్యక్రమంలో మాతంగి లక్ష్మన్,సంపత్,ఎన్ బాబు,పారునంది జలపతి,అశోక్,కన్నం నర్సయ్య,మురళి,రాజమల్లయ్య,తూర్పాటి అజయ్,కామెర ప్రభాకర్, ఎల్కపెల్లి అక్ష్మణ్,రాజేందర్,అలువాల సంపత్,తిరుపతి, సంపత్, సునిల్,శ్రావణ్,సతీష్, కేశవ్,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# విండో చైర్మన్ మధుకర్ రెడ్డి మృతి పట్ల పలువురు సంతాపం

మల్యాల,ప్రభాతవార్త :



మల్యాల మండలం తక్కల్లపల్లి సింగిల్ విండో చైర్మన్ ముదిగంటి మధుకర్‌రెడ్డి (62) గుండెపోటుతో మృతి చెందడం పట్ల పలువురు సంతాపం తెలిపారు.ఆదివారం రోజు తక్కల్లపల్లి గ్రామంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమానికి పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి,మల్యాల సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి,పోతారం సింగిల్ విండో చైర్మన్ సాగర్‌రావు,కన్నడ విండో చైర్మన్ సందీప్‌రావుతో పాటు మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనందరెడ్డి,మాజీ ఎంపిపి ఆదిరెడ్డి,ఎమ్మార్పిఎస్ నాయకులు మ్యాక లక్ష్మణ్,తక్కలపల్లి సర్పంచ్ గొడుగు కుమారస్వామి,పలువురు సర్పంచులు,ఎంపిటిసిలు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా పర్శరాములు

చిగురుమామిడి, ప్రభాతవార్త



యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బండి మల్లయ్య, కార్యదర్శి గంగుల లింగం ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం రోజున మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఇందులో యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా లంబాడిపల్లి గ్రామానికి చెందిన చందబోయిన పరశురాములు, ఉపాధ్యక్షులుగా పోతరవేని నర్సయ్య, చందబోయిన మల్లయ్య, కుమారస్వామిలు కాగా ప్రధాన కార్యదర్శిగా ముక్కెర మోహన్, సహాయ కార్యదర్శిగా గౌడ బిక్షపతి, మర్రి సతీష్, గౌరవ అధ్యక్షులుగా మొగిలి బొందయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పరశురాములు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు, యాదవ కుల బాంధవులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# బండారి నరేంధర్ సేవలు చిరస్మరణీయం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ ఎస్‌విఎల్‌ఆర్ గార్డెన్స్‌లో 33వ వార్డు కౌన్సిలర్ సతీమణీ రజనీ భర్త మాజీ కౌన్సిలర్,జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ రైతు విభాగ అధ్యక్షులు కిశే.బండారి నరేంధర్ సంస్మరణ సభ కార్యక్రమంలో పాల్గొని బండారి నరేంధర్ చిత్రపటానికి నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,డిఎమ్‌ఎచ్‌వో శ్రీధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయి.పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ,మహిళ విభాగం అధ్యక్షులు కచ్చు లత,కౌన్సిలర్‌లు పట్టణ బిఆర్ఎస్ నాయకులు,పాత్రికేయులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# మాజీ ఎమ్మెల్యే రాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం ప్రజా సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు విగ్రహాన్ని పట్టణంలోని ప్రధాన ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కాం గ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి కోరుట్ల నియోజకవర్గంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడానికి ముందుకు వచ్చిన ప్రజా నాయకుడు మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు అని కొనియాడారు. ఒక డైనమిక్ లీడర్‌గా, సుప్రీం కోర్టు న్యాయవాదిగా స్థానిక ప్రజలకు అనేక సేవలను అందించారని గుర్తుకు చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్న ప్పటికీ వాటిని పరిష్కరించడానికి తనదైన శైలిలో పనిచేసే ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు సేవలు చిరస్మర ణీయమని తెలిపారు. డైనమిక్ లీడర్‌గా పేరు సంపాదించిన మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఆశయ సాధనకు నిరం తరం కృషి చేస్తా మన్నారు. ఆయన ఆకస్మిక మృతి కాంగ్రెస్‌కు తీరని లోటని రాజకీయాల్లోకి వస్తున్న తమ లాంటి యువతకు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని గుర్తుకు చేశారు. పట్టణంలో ఆయన జ్ఞాపకార్థం ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పాలకులు సహక రించాలని కోరారు.

## ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి నర్సవ్వ అనారోగ్యం కారణంగా మృతి చెందగా ఆయన కుటుంబానికి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో స్థానిక వార్డు సభ్యురాలు పడాల మానస శాశన్న రూ.10వేల ఆర్థిక సాయంను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుగ్గావత్ భూమి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఈస్టర్ పండుగ వేడుకలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు డబ్బా, వర్షకొండ, వేములకుర్తి, యామాపూర్, తిమ్మాపూర్ తండా, గోధూర్ గ్రామాల్లో ఈస్టర్ శిలువ పండుగ వేడుకలను ఆదివారం క్రైస్తవ భక్తులు ఘనంగా జరుపుకున్నారు. చర్చిలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు దైవ సందేశాన్ని అందించారు. ఆదివారం తెల్లవారుజామున ఈస్టర్ గుడ్డును ఎంపిటిసి శాంతి జీవన్‌లు సొంతం చేసుకున్నారు. డబ్బా గ్రామంలో నిర్వహించిన ఈస్టర్ పండుగ వేడుకలను ఎంపిపి జాజాల భీమేశ్వరి, జడ్పిటిసి కుటుంబం భారతి, సర్పంచ్ లింగంపల్లి గంగాధర్‌లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు బలిపీఠం, గిద్యోను, జోసెఫ్, రాజు, డబ్బా ఉపసర్పంచ్ కోటి దేవరెడ్డి, విడిసి చైర్మెన్లు మహేందర్, చిన్నరెడ్డి, గంగాధర్, శ్రీధర్, క్రైస్తవులు దేశెట్టి జీవన్, డా.శ్రీధర్, పురుషోత్తం, కర్ణాకర్, యేసురత్నం, సోలోమాన్ రాజ్, మేరీ, సౌభాగ్యమ్మ, దయమని, రూతు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన కరపత్రాల పంపిణీ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఈనెల 12న మండలంలోని తిమ్మాపూర్ తండాలో ప్రపంచ మేధావి భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు సంబంధించిన ఆహ్వాన కరపత్రంను అంబేద్కర్ సంఘ నాయకులు మండలం లోని అని న్ని గ్రామాలకు వెళ్ళి ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచ్, ఎంపిటిసి, ముఖ్య నాయకులను సంఘ సభ్యులను కలిసి ఆదివారం అందజేశారు. అలాగే జర్నలిస్టులకు, పలువురు ప్రముఖులకు కరపత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొమొరెడ్డి రాములుకి ఘన నివాళులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని గుండంపల్లి గ్రామంలో మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు చిత్రపటానికి కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఆదివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కొమొరెడ్డి రాములు చేసిన సేవలు మరువ లేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నాసం రాజా తిరుపతి, లక్ష్మారెడ్డి, అంతడుపుల నర్సయ్య, మార్గం బుచ్చిరెడ్డి, లక్ష్మీనారాయ, సురేష్, మధు, క్రాంతి, నవీన్, మేకల శ్రీను, విజయ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ సంబంధిత కరపత్రాలు ఆవిష్కరణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఈనెల 12న తిమ్మాపూర్ తండాలో ప్రపంచ మేధావి భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు సంబంధించిన కరపత్రంను మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకుడు ఎర్ర రమేష్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇట్టి విగ్రహావిష్కరణకు మల్లాపూర్ మండలం నుండి వందలాదిగా అంబేద్కర్ వాదులు, సమతావాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలుక కమలాకర్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, బొద ప్రశాంత్, చిట్యాల నవకాంత్, బాలరాజ్, మేకల సతీష్, జంగం దినేష్, దళితరాజు, మోతె రమేష్, కడకుంట్ల వినయ్, సాహు, మామిడి చిన్నగంగనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొమొరెడ్డి రాములు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కొప్పుల

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఇటీవల మృతి చెందగా ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ శ్రేణులు, అధికారులు, తదితరులున్నారు.

**పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు....**

మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఇటీవల మృతి చెందగా ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే తనయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ ఆదివారం పరామర్శించారు. అలాగే ఎంపిపి మారు సాయిరెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, గంగాధర్, బిఆర్ఎస్ శ్రేణులు కూడా పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## నిరుపేద విద్యార్థికి విద్య ఫౌండేషన్ ఆర్థిక సహాయం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన మ్యాకల ప్రవళిక బి ఫార్మసి మొదటి సంవత్సరం చదువుతున్న అమ్మాయి సహాయాన్ని కోరగా, ఈ అమ్మాయికి తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయినందున తాత నానమ్మవద్దే ఉండడంతో, పదవ తరగతి వరకు కస్తూర్బా స్కూల్‌లో 10/10 జిపిఏ సాధించింది. ఇంటర్మీడియట్ లో 920 మార్కులు, ఎంసెట్‌లో పదివేల లోపు ర్యాంకుతో బి ఫార్మసి లో ఫ్రీ సీటు వచ్చింది. కాని హాస్టల్ ఫీజు కట్టలేని పరిస్థితులో ఉండడంతో సహాయం కొరకై విద్య ఫౌండేషన్‌ను సంప్రదించగా ఫౌండేషన్ సభ్యులు వారి ఇంటికి వెళ్లి విచారించి ఆర్థిక సహాయం చేయడానికి హామీ ఇచ్చారు. దాతల సహకారంతో 35502 రూపాయలను సేకరించి వారికి అందజేశారు. విద్య ఫౌండేషన్ చైర్మెన్ పచ్చునూరి తిరుపతి, నాయకులు మచ్చ రమేష్, రామకృష్ణ ఫౌండేషన్ సభ్యులు మామిడి రాజేష్ పవార్, పైడా మహేష్, కటుకం నారాయణ, తాటిపెల్లి శివ, మహేశుని మల్లేశం, సామల వెంకటేష్, బొద్దుల వెంకటేశం, తాటిపెల్లి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం అధ్యక్షులుగా అయిత మహేష్

జమ్మికుంట ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలో ఆదివారం జరిగిన వర్తక సంఘం ఎన్నికలు ఉత్కంఠ బరితంగా కొనసాగాయి. 13 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత జరిగిన ఎన్నికలు కావడంతో వైశ్య కులస్తులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వైశ్యుల ఓట్లు మొత్తం 89 ఉండగా, 81 ఓట్లు పోలు అయ్యాయి. అధ్యక్ష పోటీలో అయిత మహేష్, కొండ్లపాపయ్య ఉన్నారు. అయిత మహేష్ (కుర్చీ గుర్తు) కు 42 ఓట్లు రాగా కొండ పాపయ్య (ఫ్యాన్ గుర్తు)కు 38 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లనిదిగా గుర్తించారు. అంతకుముందు ప్రధానకార్యదర్శిగారావికంటిరాజు, కోశాధికారిగా గంగిసెట్టి శివశంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా వర్తక సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన అయిత మహేష్ మాట్లాడుతూ వర్తక సంఘం



అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎల్లప్పుడు వర్తక సంఘం సభ్యుల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటానని తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఎన్నికకు సహాయసహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మండల ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు నల్లాల అఖిల్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, అఖిల్, రంజిత్, కళ్యాణ్, సంపత్, కిట్టు, మహేష్, అభి, లక్ష్మణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు ప్రకారం నియామకాలు చేపట్టాలి

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అది శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో 2008 డిఎస్సి నోటిఫికేషన్‌లో సెలక్ట్ అయిన వారిని హైకోర్టు తీర్పు ప్రకారం నియామాకాలు వెంటనే చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్ల అధ్యక్షుడు అది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అదివారం ఆర్‌డివో కార్యాలయం ఎదుట డిఎస్సి మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని వేడుకోలు డిఎస్సి సాధన సమితి నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అదిశ్రీనివాస్ సంఘీబావం తెలిపారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగ భర్తి చేయాలని డిమాండ్ చేశారు.అంధ్ర అభ్యర్థులు బడిలో తెలంగాణ అభ్యర్థులు ధర్నాలో ఉండడం జరిగిందన్నారు.సిఎం కేసిఆర్ ఇచ్చిన హామి నిలబెట్టుకోవలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిరుద్యోగుల గర్జనలో మీ సమస్యను ప్రభుత్వం తెలిసే విధంగా పోరాడుతుం అని అన్నారు.దీక్షకు వివిధ ఉపాధ్యాయి సంఘ నాయకుల సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగుల సత్యనా



రయణ, సూర దేవరాజ్,చోప్పదండి ప్రకాష్,డిఎస్సి అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 4,500 కోట్లతో వేములవాడ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది

**- వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు**

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ నియోజకవర్గం 4,500 కోట్లతో అభివృద్ధి చెందుతుందని వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక లక్షా 6 వేల తలసరి ఆదాయం ఉంటే అది ఇప్పుడు మూడు లక్షల తలసరి ఆదాయంగా పెరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎల్లంపల్లి గోదావరి జలాలతో లక్ష ఎకరాలకు నీరు అందిస్తున్నామని తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా మూలవాగు జీవనదిగా మారుతుందని చెప్పామని ఆ కల త్వరలో తీరబోతుందన్నారు. 670 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని 62,186 మంది రైతులకు రైతుబంధు ఇచ్చామన్నారు. నియోజకవర్గంలో వలసలు తగ్గిపోయి వ్యవసాయం చేసుకుంటున్నారని చెప్పారు. ముంపు గ్రామాల త్యాగాల ఫలితంగానే మిడ్ మానేరు ప్రాజెక్టు ఏర్పడిందన్నారు. 600 కోట్లతో ఆర్‌ఆర్‌ఆర్ రోడ్లు పూర్తయ్యాయని తెలిపారు. 58,218 మందికి 852 కోట్లతో పెన్షన్లు చెల్లిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి తలసరి ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. 6,218 మందికి కళ్యాణలక్ష్మి ద్వారా 70 కోట్ల చెక్కులను అందించామన్నారు. కల్యాణలక్ష్మి ద్వారా బాల్య వివాహాలు తగ్గిపోయాయని తెలిపారు. ఆహార భద్రత విషయంలో రెండు లక్షల మందికి రేషన్ ఇస్తున్నామన్నారు. ఇప్పటికే 14 చెక్‌డ్యాంల నిర్మాణం పూర్తి చేశామన్నారు. త్వరలో గుడి చెరువు సుందరీకరణ జరుగుతుందన్నారు. 110 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో దళితబంధు స్కీం ఇస్తున్నామని చెప్పారు. మహిళా గ్రూపులకి 46 కోట్ల రూపాయలు ఇస్తున్నామని అన్నారు. పట్టణంలో కోట్ల రూపాయలతో పారదర్శకంగా అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రంలోనే వేములవాడ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందివ్వడంలో ముందజంలో ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాధవి, జడ్పీటీసీలు జిల్లా పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య,

## నిన్న కూలీలు... నేడు పౌల్ట్రీ ఫార్మ్ యజమానులు

**- గండిలచ్చపేటలో దళితబంధుతో మారిన తండ్రీకొడుకల బతుకు చిత్రం**

**-నేడు ప్రారంభించనున్న మంత్రి కేటిఆర్**

తంగళపల్లి, ప్రభాతవార్త :

తమ అభివృద్ధిని తామే నిర్వహించుకునే దిశగా చైతన్యమై, ఉత్పత్తిలో భాగస్వాములై నాడే దళితుల సాధికారతకు నిజమైన అర్థం లభిస్తుందన్న ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు శతాబ్దాలుగా చీకటి అలుముకున్న పేద దళిత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా



తంగళపల్లి మండలం గండిలచ్చపేటలో గ్రామంలో దళితబంధు పథకంలో భాగంగా సంతృప్తస్థాయిలో 34 కుటుంబాలకు దళితబంధు పథకం కింద రైస్ డిపో, గొర్రెల యూనిట్లు, లేడీస్ ఎంపోరియం, ఆటో మొబైల్, సెంట్రిక్ తదితర యూనిట్లను మంజూరు చేయగా గ్రౌండిగ్ కూడా పూర్తయింది. ఇదే గ్రామంలో చెదల దుర్గయ్య, చెదల సుమన్‌లు తండ్రీ కొడుకులు. కొడుకుకు పెళ్లవడంతో తన భార్య, పిల్లలతో కలిసి వేరుగా ఉంటున్నాడు. ఇద్దరు దళితబంధు పథకం వర్తించడంతో ఉమ్మడిగా పౌల్ట్రీ ఫార్మ్ పెట్టుకున్నారు. ఒకప్పుడు కూలీనాలి చేసుకుని జీవనం సాగించే దుర్గయ్య, సుమన్‌లు దళితబంధుతో పౌల్ట్రీ ఫార్మ్ యజమానులుగా మారారు. దళితబంధుతో మా బ్రతుకు చిత్రం మారిందని సంబురపడుతున్నారు దుర్గయ్య, సుమన్‌లు. సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## 'వార్త' కథనానికి స్పందన

**- బండపల్లికి చేరిన గోదావరి జలాలు**

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి ఎట్టకేలకు గోదావరి జలాలు చేరాయి. మల్యాల పంప్‌హౌస్‌కు పదిరోజుల క్రితం గోదావరి జలాలు చేరగా అక్కడి నుండి జోగాపూర్ కు వచ్చే కాలువ పూడిక మట్టితో కూరుకుపోవడంతో నీటి ప్రవాహం ఆగిపోయింది. దీంతో బండపల్లి చెరువులోకి నీళ్లు రావడం నిలిచిపోయాయి. దీంతో రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోతున్నాయని ఈ నెల మూడవ తేదీన వార్త కరీంనగర్ ఎడిషనల్‌లో కాలువ ఇలా... నీరు పారేదెలా అనే వార్త కథనం ప్రచురణ కాగా స్పందించి నీటిపారుదలశాఖ అధికారులు ప్రజా ప్రతినిధుల సహకారంతో కూరుకుపోయిన మట్టిని జెసిబితో తొలగించడంతో బండపల్లి ఊర చెరువులోకి నీళ్లు వచ్చాయి. బండపల్లి ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి నీటిపారుదలశాఖ ఈఈ సంతు ప్రకాష్ సహకారంతో జెసిబిని ఏర్పాటు చేసి మట్టిని తొలగించారు. దీంతో సమస్య



తొలగిపోయి నీటి ప్రవాహం కొనసాగింది. రైతులు వారం రోజుల నుండి నీళ్ల కోసం ఎదురుచూస్తుండగా ఏ ఒక్కరూ పట్టించుకోకపోవడంతో చివరకు బండపల్లి ఎంపిటిసి దగ్గరుండి నీళ్లు వచ్చేందుకు కృషిచేశాడు. వారం రోజుల ముందు నీళ్లు ఇస్తే రైతులకు మరింత ప్రయోజనం కలిగేదని రైతులు చర్చించుకుంటున్నారు.

## బహిరంగ సభలో పాల్గొన్న మండల సీపీఐ నాయకులు

తంగళపల్లి, ప్రభాతవార్త :

హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన సిపిఐ సిపిఎం బహిరంగ సభలో తంగళపల్లి ప్రతినిధి సిపిఐ బృందం నాయకులు పాల్గొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి మచ్చకట్ల రమేష్, జిల్లా వ్యవసాయక కార్యదర్శి సిపిఐ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు సోమ నాగరాజు, వేముల రాములు, వడ్డేపల్లి లక్ష్మణ్, సిపిఐ సీనియర్ నాయకులు మంత్రి చంద్రన్న, నర్మెట దేవరాజు, రాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాంబారి రాజేష్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాంబారి రాజేష్ నియమితులయ్యారు. యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం ఫైవ్ మెన్ కమిటీ నిర్ణయం మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాంబారి రాజేష్‌ను నియమించినట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుండేటి ప్రభాకర్, దేవనపల్లి చక్రపాణిలు ఆదివారం నాడు తెలిపారు. ఈ సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తన నియామకానికి సహకరించిన పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుండేటి ప్రభాకర్, దేవనపల్లి చక్రపాణి, ఫైవ్‌మెన్ కమిటీ సభ్యులకు, పద్మశాలీ కుల బాంధవులకు సాంబారి రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం నాయకుల సహకారంతో యైటింక్లయిన్‌కాలనీ పద్మ శాలీ సంఘం అభివృద్ధి, భవన నిర్మాణం కోసం, కుల బాంధవుల సంక్షేమం కోసం పాటు పడుతానని ఈ సందర్భంగా సాంబారి రాజేష్ వెల్లడించారు. కాగా యైటింక్లయిన్‌కాలనీ పద్మ శాలి సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాంబారి రాఏష్ నియామకం పట్ల కాలనీ పద్వశాలీ సంఘం నాయకులు, కుల బాంధవులు సాంబారి రాజేష్‌కు అభినందనలు తెలిపారు.

## ఉచిత వైద్య శిభిరం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని శివనగర్ శివాలయంలో ఉచిత వైద్య శిబిరంను మున్సిపల్ ఛైర్‌పర్సన్ జిందం టిపిటిడిసి ఛైర్మన్ గుడూరి ప్రవిణ్,మున్సిపల్ ఛైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు.ఈ సందర్భంగా గుడూరి ప్రవిణ్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా వైద్యశిభిరాలు నిర్వహించి పేదవారికి వైద్య సేవలు అందించాలని అన్నారు.కార్మిక క్షేత్రం,వస్త్ర పరిశ్రమ,కార్మికులు,బీడి కార్మికులు ఉచిత వైద్యం అందించడం సంతోషకరం అని అన్నారు. ఉచిత వైద్య సేవలు అందించే ఆకిర ఆసుపత్రిని వారికి అబినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మంచె శ్రీనివాస్,దీలిప్, లక్ష్మిరెడ్డి, చౌటు జలెందర్, కొండ ఎల్లయ్య, నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడి చిత్ర పటానికి పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని మోడి చిత్రపటానికి బిజేపి పట్టణ కమిటి అధ్వర్యంలో అదివారం పాల భిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రానికి 11వేల 360 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిం దన్నారు.బిఆర్ఎస్ నాయకులు ప్రధాని మోడి చిత్రపటానికి దహనం చేసినందుకు బిజేపి అధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, మాజి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆడెపు రవీందర్, ప్రధాన కార్యదర్శి కైలాస్, నరేష్, కౌన్సిలర్ బొల్గం నాగరాజు, కమలాకర్, గాజుల సదానందం, శ్రీనివాస్, శ్రీహరి, రాంప్రసాద్, నవీన్, అనిల్‌గౌడ్, సాయిరాం, భాస్కర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ చెన్నమనేని రమేష్‌బాబుకే ఎమ్మెల్యే టిక్కెట్



మొదటి పేజి తురువాయి..

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శాసన సభ్యునిగా మళ్లీ చెన్నమనేని రమేష్‌బాబు పోటీ చేస్తాడని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వేములవాడ నుండి ఎమ్మెల్యే రమేష్‌బాబు, బారాస అభ్యర్థిగా బరిలో ఉంటారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై గొప్ప గొప్ప ఆర్థిక వేత్తలు అధ్యయనం చేసి తలసరి ఆదాయం పెరిగిందని తెలిపారు. 2014లో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసీఆర్ చేతిలో ప్రజలు పెట్టారని మాట్లాడారు. అక్టోబర్ లేదా డిసెంబర్ చివరికల్లా ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందన్నారు. కరెంటు వాడకంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతు కుటుంబంలో కూడా విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. ఆత్మీయ సమ్మేళనాలు మంచి పండుగ వాతావరణంలో జరుగుతున్నాయన్నారు. ఈ సమ్మేళనాల ద్వారా చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యేలు కూడా పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యంగా ఉండి పనిచేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి సందేశం ప్రతి సమ్మేళనంలో చదివి వినిపిస్తున్నామని పేర్కొన్నారు. చీటికిమాటికి అభ్యర్థులు మార్చే విధానం మాది కాదని సిట్టింగ్ అభ్యర్థులే ఎన్నికల్లో పోటీ చేస్తారన్నారు. వారం రోజుల్లో వేములవాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేస్తామన్నారు. 2009 నుండి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే శాసన సభ ఎన్నికల్లో గులాబీ జెండా అసెంబ్లీపై ఎగురుతుందన్నారు. వేములవాడ ఏరియా ఆసుపత్రి పనితీరుపై కేసీఆర్‌కు వివరించామని ఆయన చాలా ఆనందపడ్డారని తెలిపారు. నియోజకవర్గంలో మిగిలింది ఒకే ఒక కలికోట సూరమ్మ ప్రాజెక్టు అని ఈ ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తామన్నారు. ఎఫ్ఆర్‌బిఎం పరిమితి విషయంలో కేంద్రం ఇబ్బంది పెడుతుందని మండిపడ్డారు. రాజన్న ఆలయం అభివృద్ధి పనులు కూడా వేగవంతం కానున్నాయని చెప్పారు. సిద్దిపేట వరకు రైల్వే పనులు ఆగిపోయాయని సిద్దిపేట నుండి సిరిసిల్లకు టెండర్లు పిలిచామన్నారు. త్వరలో వేములవాడ రైల్వేలైన్ పనులు కూడా ప్రారంభమవుతాయన్నారు. మిడ్ మానేరుపై రైల్ కం రోడ్డు పనులకు త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు.

**కాంగ్రెస్ బిజెపి నాయకులు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు...** కరీంనగర్ ఎంపీగా బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి గెలిచి రాష్ట్రానికి నాలుగు పైసలు నిధులు కూడా తేలేదన్నారు. 3 లక్షల జనాభా ఉన్న కరీంనగర్‌కు ఎంపీగా ఉన్న సమయంలో 1000 కోట్లనిధులు తీసుకొచ్చి స్మార్ట్ సిటీ పనులు చేయించాను అన్నారు. కనీసం జిల్లాకు నవోదయ విద్యాలయమైనా తీసుకొచ్చాడా అని మండిపడ్డారు. 2016లో ప్రసాదం స్కీం కింద కొండగట్టు, వేములవాడ, ధర్మపురి, కాళేశ్వరం కలుపుతూ ప్రతిపాదన పెట్టానని కనీసం దాన్ని ముందుకు తీసుకెళ్లే పరిస్థితి లేదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో అత్యధికంగా అవినీతి ఉందన్నారు. కర్ణాటకలో 40 శాతం ప్రభుత్వంగా ప్రజల్లో వాడుక భాషలోకి వచ్చేసిందన్నారు. బిజెపిలోనే కుటుంబ పాలన ఉందన్నారు. ఆ పార్టీలో దాదాపు 100 మంది ఎంపీలు కుటుంబాల పాలన నుండి వచ్చిన వారేనన్నారు. ప్రధానికి మాత్రం ఆదాని, అంబానీ పెద్ద కుటుంబం ఉందన్నారు. కేటీఆర్, కవిత, హరీష్‌రావు మొదటి నుండి రాష్ట్ర ఉద్యమంలో పనిచేశారని పదవుల కోసం ఏనాడు పాకులాడలేదన్నారు.

# గణపతి దేవాలయంలో అభిషేకం



**ధర్మపురి, ప్రభాతవార్త :** సంకటహర చతుర్థి పర్వదినం సందర్భంగా స్థానిక శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన గణపతి ఆలయంలో వేదపండితులు ఆదివారం గణపతి ఉపనిషత్తులతో అభిషేకం నిర్వహించారు. పాలెపు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం వేళలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మంత్రపుష్ప, తదితర కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో గణపతి ఆలయంతో పాటు శ్రీరామలింగేశ్వరాలయాన్ని దర్శించుకున్నారు.

# ఘనంగా శ్రీమల్లికార్జున స్వామి బోనాలు





**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని 5వ వార్డులో యెఖీన్‌పూర్‌లో శ్రీమల్లికార్జున స్వామి బోనాల మహోత్సవం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. పోతరాజు విన్యాశాలు, శివశక్తుల పూనకాల నడుమ ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. గ్రామ కాలనీవాసులంతా బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా తరలివెళ్లి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ముందు చేసిన గావు కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార ్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి తెలంగాణలోనే ఉంది

**- 4 కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ కుటుంబం**

**- తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన**

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండల లక్ష్మీపూర్ గ్రామంలో మీరునేను కార్యక్రమంలో భాగంగా పల్లెనిద్ర చేసి ఉదయాన్నే వార్డులలో తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ స్థానిక మహిళలు,యువకులు,రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును పరిశీలిస్తూ,ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.అంతకుముందు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం తిమ్మాపూర్ గ్రామంలో మీరునేను కార్యక్రమంలో భాగంగా వార్డులలో పర్యటిస్తూ రూ.10 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణానికి,హనుమాన్ ఆలయానికి రూ.1.50 లక్షలతో శంకుస్థాపన చేసి,గ్రామంలో పర్యటించారు.అంతకుముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే,జెడ్పి చైర్‌పర్సన్‌కు తిలకం దిద్ది,పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే,జెడ్పి చైర్‌పర్సన్.ఎమ్మెల్యే మాట్లాడుతూ 4 కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ కుటుంబమని,తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలన నడుస్తుందని అన్నారు.దేశంలో ఎక్కడలేని విధంగా 44 లక్షల మంది రైతులకు భీమా చెల్లిస్తున్నామని,12 లక్షల మందికి కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కుల పంపిణీ,20 లక్షల మందికి విద్యార్థులకు సన్నబియ్యం అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.పసుపుకి మద్దతు ధర ఇస్తామని,పసుపు బోర్డు తెస్తామని బాండ్ పేపర్ రాసిచ్చిన వ్యక్తి ముఖం చాటేస్తున్నారని,గతంలో 22 వేల ఎకరాలలో పంట విస్తీర్ణం ఉంటే నేడు 59 వేల ఎకరాలలో విస్తీర్ణం జరుగుతుందని అన్నారు.కేసిఆర్ వ్యవసాయంలో 24 గంటల కరెంట్,మిషన్ కాకతీయ,కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే సాధ్యం అయ్యిందని అన్నారు.వ్యవసాయానికి ఉపాధి హామీ అనుసంధానం చేయాలని కోరుతున్నా కేంద్రం నిర్లక్ష్యం ఉపాధి హామీ పనిదినాలు తగ్గించి ఉపాధి హామీ నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని అన్నారు.తెలంగాణ ప్రజలు అందరూ కెసిఆర్ కుటుంబమే నని కెసిఆర్‌ది ముమ్మాటికీ కుటుంబ పాలన అని అన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని,దేశంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పథకాలను కాపీ కొడుతున్నారని ఎద్దేవా చేశారు.జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని,హరితహారం కార్యక్రమం ఒక గొప్ప కార్యక్రమమని రాబోయే రోజుల్లో ఆక్సిజన్ కొనే పరిస్థితి ఉందని అన్నారు.తెలంగాణ ప్రతి గ్రామంలో నర్సరీల ఏర్పాటు,మొక్కలు నాటడం ద్వారా గ్రామాలు పచ్చదనంతో కళకళ లాడుతున్నాయన్నారు.అసత్య ప్రచారాలు చేసే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ నిలిచి ఉంటుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. 8వ డివిజన్‌కు చెందిన సూత్రాల కళావతి అనే బిఆర్ఎస్ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణించగా పార్టీ నుంచి రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు గంగానగర్‌లో ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బిఆర్ఎస్ జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ మృతురాలు సూత్రాల కళావతి భర్త రమేష్‌కు చెక్‌ను అందించారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు పార్టీ ఎల్లవేళలగా అండగా నిలుస్తుందని, వారి కష్ట సుఖాల్లో తోడుటుంటుందని అన్నారు.



# వర్తక సంఘం అధ్యక్షులుగా అయిత మహేష్



**జమ్మికుంట, ప్రభాతవార్త:** జమ్మికుంట పట్టణంలో ఆదివారం జరిగిన వర్తక సంఘం ఎన్నికలు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. 13 సంవత్సరాల సుదీర్ఘ కాలం తరువాత జరిగిన ఎన్నికలు కావడంతో వైశ్య కులస్తులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వైశ్యుల ఓట్లు మొత్తం 89 ఉండగా, 81 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష పోటీలో అయిత మహేష్, కొండ్ల పాపయ్య ఉన్నారు. అయిత మహేష్ కుర్చీ గుర్తుకు 42 ఓట్లు రాగా, కొండ్ల పాపయ్య ఫ్యాన్ గుర్తుకు 38 ఓట్లు వచ్చాయి, ఒక ఓటు చెల్లనిదిగా గుర్తించారు. అంతకు ముందు ప్రధాన కార్యదర్శిగా రావికంటి రాజు, కోశాధికారిగా గంగిసెట్టి శివ శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా వర్తక సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన అయిత మహేష్ మాట్లాడుతూ వర్తక సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, ఎల్లప్పుడూ వర్తక సంఘం సభ్యుల సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటానని తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో గెలిపించినందుకు ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటానని, ఎన్నికకు సహాయ, సహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# జగిత్యాలలో ఘనంగా ఈస్టర్ వేడుకలు





**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** ఈస్టర్ వేడుకలు సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రసిద్ద సిఎస్ఐ చర్చిలో ఆదివారం ఈస్టర్ పునరుత్థానం దినంను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలను పురస్కరించుకొని క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా చర్చి ఫాధర్ జీవరత్నం ప్రత్యేక ఈస్టర్ సందేశం అందించారు.యేసుక్రీస్తు పునరుత్థానమే లోకానికి మహాగొప్ప దినం అని అన్నారు. ఈ వేడుకలను స్థానికులే కాక సమీప గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మహిళలు ప్రత్యేక ఈస్టర్ భక్తి గీతాలు ఆలపించారు. సిఎస్ఐ వెస్లీ సంఘం పెద్దలు విమల నారాయణ, సునంద్,డేవిడ్‌రాజ్‌తో పాటు పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. జగిత్యాల పట్టణంలోని హెబ్రోను,యేసురక్తం మందిరాలలో జరిగిన ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు పెద్ద సంఖ్యలో హాజరుకాగా పాస్టర్లు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ప్రజాసేవ చేయటానికి ముందుకు వస్తున్న భూంరెడ్డి

## - ఆత్మీయ సమ్మేళనంతో రాజకీయ అరంగేట్రం






**మంథని - ప్రభాతవార్త:** మంథని ప్రాంత ప్రజలకు ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో మరో నాయకుడు రాజకీయంగా ప్రజల ముందుకు రావటానికి తన వేదికను సిద్దం చేసుకుంటున్నాడు. మంథని మండలం ఆరెంద గ్రామానికి చెందిన కొమ్మిడి భూంరెడ్డి సింగరేణిలో ఉన్నత స్థాయి అధికారిగా పదవీవిరమణ పొందగా తాను పుట్టిన ప్రాంతానికి ప్రజాసేవ చేయాలనే తలంపుతో రాజకీయంగా ప్రజలకు సేవచేయటానికి సంసిద్దంగా ఉంటూ దానికి అనుగుణంగా పావులు కదుపుతున్నారు. మంథని మండలం ఆరెంద గ్రామానికి చెందిన కొమ్మిడి భూంరెడ్డి చిన్నతనం నుండి విద్యార్థుల సమస్యలపైన పోరాటం చేయటంతో పాటు పిడిఎస్‌యు ఆర్గనైజేషన్ ద్వార ఆనాటి విద్యార్థుల సమస్యలపైన పోరాటం చేసి వారికి న్యాయం జరిగే విధంగా చూశాడు. తరువాత ఉన్నత చదువులు చదివిన భూంరెడ్డి సింగరేణిలో 1987లో ఉద్యోగంలో చేరిన తరువాత అంచెలంచెలుగా అండర్‌మేనేజర్, సేఫ్టీమేనేజర్, ఎస్టేట్ ఆఫీసర్ గా విధులు నిర వ్వహించిన తరువాత మొత్తం సింగరేణి సంస్థకు ఛీఫ్ లూయిజన్ ఆఫీసర్ గా పనిచేశారు. అనంతరం డిప్యూటేషన్‌పైన స్టేట్ ఎండిసి పదవితో పాటు ఉన్నతపదవులు అలంకరించి సింగరేణిలో 33 సంవత్సరాలుగా అనేకసేవలు చేశారు. ఆయన సేవలకు గాను సింగరేణి సంస్థ పలు పురస్కారాలను కూడ అందించింది. ఈ నేపథ్యంలోనే సింగరేణిలో 13 సంఘాలను ఏకతాటిపైకి తీసుకవచ్చి ఆల్ ఆఫీషియల్ అసోషియేషన్ స్థాపించి వివిధ హోదాల్లో అధికారుల సంఘం నాయకుడిగా కోల్ మైన్స్ ఆసోషియేషన్ తో పనిచేశారు. సింగరేణి ఉద్యోగంలో చేరిన తొలినాళ్లలో కార్మికుల సమస్యలపైన పోరాటం చేస్తున్న క్రమంలో నక్సల్స్‌తో సంబంధాలు ఉన్నాయని పోలీసులు అరెస్టు చేశారు. కాగా తాను పనిచేస్తున్న సంఘం ఉద్యోగ వివరాలు తెలుసుకున్న పోలీసులు అతనిపైన కేసు పెట్టకుండా విడిచిపెటా ్ద రు. సింగరేణిలో పదవివిరమణ పొందిన తరువాత కొమ్మిడి భూంరెడ్డి తన మాతృగడ్డకు సేవచేయాలనే సంకల్పంతో మార్చి 26న మంథనిలో నియోజకవర్గ స్థాయిలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు అనేక మంది ఆత్మీయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే భూంరెడ్డి మాటా ్ల డుతూ తాను ప్రజాసేవచేయటానికి సిద్దంగా ఉన్నాని దీనికోసం అందరి సహాయ సహకారాలు కావాలని బహిరంగంగా కోరటంతో మంథని రాజకీయంలో భూంరెడ్డి కూడ పాల్గొంటాడని ప్రచారం మొదలైంది. ఇదిలా ఉండగా భూంరెడ్డి తనకు ఉన్న పరిచయాలతో ప్రస్తుతం వివిధ పార్టీలో కీలక స్థానంలోఉన ్న నాయకులతో సత్ససంబంధాలు కల్గి ఉండి వారితో సన్నిహితంగా కొనసాగుతున్నాడు. ప్రధాన రాజకీయ పార్టీలు బిఆర్ఎస్, బిజెపి, బిఎస్‌పితో పాటు పలు పార్టీల నాయకులతో భూంరెడ్డి టచ్‌లో ఉంటున్నాడు. కాగా రాజకీయ అరంగేట్రం చేయటానికి భూంరెడ్డి ఏ రాజకీయ ఏ పార్టీద్వార ప్రజల ముందుకు వస్తాడోనని మంథని ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతుకు వడ్డీతో సహా చెల్లిస్తాం

## - రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరదలతో పంటలు నష్టపోయిన రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వడ్డీతో సహా వారికి పరిహారం చెల్లిస్తామని రైతుల ఆధైర్యపడవద్దని కాం గ్రెస్ పార్టీ అండగా ఉంటుదని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మంథని పట్టణ శివారులోని అయ్యగారిచెరువు కట్టపైన తన స్వంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపు ఉన్న తుమ్మచెట్లను తొలగించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రామగిరి మండలం రాజాపూర్ నుండి మొదలుకొని మంథని వరకు ఉన్న ఎల్-6 కెనాల్‌లో సిల్టు తీయటానికి సిఎస్ఆర్ నిధుల నుండి రూ.11.25లక్షల నిదులు మంజూరు చేయించటం జరిగిందన్నారు. ఈ కాలువలో సింగరేణి మూలంగా సిల్టు చేరిపోయి నీరు రైతులకు అందకపోవటతో రైతులు సాగునీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయాన్ని సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సిఎస్ఆర్ నిధులనుండి మంజూరు చేయించటం జరిగిందన్నారు. దీనితో రాజాపూర్ నుండి మొదలుకొని కన్నాల, నాగారం, గుంజపడుగు, పోతారం, విలోచవరం, మంథని వరకు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సిల్టు తీసే పనులు వెంటనే ప్రారంభించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా మంథని శివారులోని అయ్యగారి చెరువుకట్టకు ఇరుపక్కల ఉన్న తమ్మచెట్లతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తన దృష్టికి రావటంతో జెసిబి ద్వార కట్టపై నుండి గోదావరినది వరకు రొడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చిమొక్కలు, తమ్ముచెట్లను తొలిగించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్బంగా ఆ ప్రాంత రైతులు తాము గత కొన్ని రోజుల నుండి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను తొలగించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అయ్యగారి చెరువులో సిల్టుతీసి నీటినిల్వలను ఎక్కువగా ఉండేవిధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, కిసాన్‌సెల్ నాయకుడు శశిభూషణ్‌కాచే, కాంగ్రెస్ నాయకులు పెంటరి రాజు, ముస్కుల సురేందర్‌రెడ్డి, లైశెట్టి రాజు, రావికంటి సతీష్, మంథని సత్యం, ఆజీంఖాన్, ఏల్పుల రాజు, గొటికార్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలోస్తే కనబడే నాయకుడు శ్రీధర్‌బాబు

## - 60ఏండ్లుగా అభివృద్ధికి ప్రజలు ఎదురు చూశారు-మధు,ఎర్రోళ్ల



**రామగిరి, ఏప్రిల్09, ప్రభాతవార్త:** ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే మంథని ఎమ్మెలే శ్రీధర్‌బాబు కనబడుతాడని, అదే విధంగా 60ఏండ్లు నియోకవర్గ ప్రజలు అభివృద్ధి కొరకు ఎదురు చూసి విసిగిపోయారని జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్, రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రస్టక్చర్ కార్పోరేషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌లు అన్నారు. ఆదివారం రామగిరి మండలంలో మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, ఏఎంసీ మాజీ చైర్మెన్ పూదరి సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్, కార్పోరేషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌లు పాల్గోన్నారు. ఈసందర్బంగా ముందుగా కార్యకర్తలతో కలిసి బేగంపేట్ క్రాస్ రోడ్డు నుంచి బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈక్రమంలో అంగడిబజార్ వద్ద గల అబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాల వేశారు. అనంతరం సమ్మేళంలో పాల్గోన్న వారు మాట్లాడారు. తెలంగాణ పోరాట సమయంలో మంత్రిగా ఉన్న శ్రీధర్‌బాబు రాజీనామా చేయమంటే అధిష్టానాన్ని అడుగుతాను అన్నారని అలాంటి నాయకుడికి ఓట్లు వేయడమేంటని ప్రశ్నించారు. నాడు ఏజెన్సీల ప్రాంతాల్లో బారీ బలగాల మధ్య నాయకులు తిరిగేవారని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం వచ్చాక 8ఏళ్ళలో పరిస్థితులు మారి పోయావని అన్నారు. అలాగే 60ఏండ్లు ఈ ప్రాంతాన్ని కాంగ్రేస్ నాయకులు పాలించి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈక్రమంలో తెలంగాణ రాష్ట్రంలో నియోకవర్గంలోని మారుమూల ప్రాంతం కూడా అభివృద్ధి చెందిందన్నారు. అదే విధంగా పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న క్రమంలో, చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు మళ్ళీ కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని అన్నారు. ఈదిశగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరింస్తూ ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన గులాబీ జేండాను ఎగురవేయడంకు ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో భూపాల్‌పల్లి జెడ్పీ చైర్మెన్ జక్కు శ్రీహర్షిణి, ఏఎంసీ చైర్మెన్ దాసరి రాజలింగు, పీఏసీఎస్ చైర్మెన్ ఇనగంటి బాస్కర్‌రావు, జెడ్పీటీసీ శారధ, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితర నాయకులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# శ్రీమంతుల సాయినాథునికి మహానంది అవార్డు జాతీయ పురస్కారం



**ఎండపల్లి,ప్రభాతవార్త :** వాస్తు,జ్యోతిష్యం,రోహిత రంగంలో అధిగమిస్తున్న సేవలకు గుర్తింపుగా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన శ్రీమంతుల సాయినాథ చార్యులు మహానంది అవార్డు జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు.ఆదివారం రోజున హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాలలో నుండి 180 మందికి పురస్కారం అందజేశారు.అందుకుగాను ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి,డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,అంబారిపేట,కొండాపూర్ గ్రామ ఎంపిటిసి జాడి సుజాత-రాజేశం,బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నారాయణరావు,ప్రముఖ డా.గురువారెడ్డి,బిజెపి మండల ఉపాధ్యాక్షులు వెలిశాల సతీష్‌గౌడ్,కొండాపూర్ సర్పంచ్ వెల్గటూర్ సర్పంచ్,గొల్లపల్లి సర్పంచ్,ఎంపిటిసిలు,పెద్దలు సాయినాథ్ ఆచార్యకు ప్రత్యేక అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు.

# వైయస్సార్ టీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వైయస్సా ర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఆదివారం దగ్ధం చేశారు. పేపర్ లీకేజ్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పారునంది సంపత్ పుల్లేందుల రామ్‌రెడ్డి, శ్రావణ్, శేఖర్ రాజు, నారాయణ బాపిరెడ్డి, పద్మ లక్ష్మీ, స్రవంతి, భాగ్యలక్ష్మీ, నీరజ, అంజయ్య,రాజేష్, కొమురయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ముద్దసాని దామదర్‌రెడ్డి సేవలు మరువలేనివి

**-ముద్దసాని లాంటి నాయకులు నేడు అరుదు**

**-సీనియర్ సిటిజన్ పోలాడి రామారావు**

**మానకొండూర్, ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి ముద్దసాని దలామోదర్‌రెడ్డి సేవలు మరువలేనివని సీనియర్ సిటిజన్, రైతు నాయకులు పోలాడి రమారావు అన్నారు. ఆదివారం స్వర్గీయ రాష్ట్ర మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి 11వ వర్ధంతి వేడుకలు సందర్భంగా చిత్రపఠానికి పూలమాల వేసి పోలాడి రామారావు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ పోలాడి రామారావు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు, ఆనాడు కమలాపూర్ నియోజక వర్గ అభివృద్ధికీ రైతుల సమస్యల పరిష్కారానికి విశేష సేవలందించిన గొప్ప నాయకుడని కొనియాడారు. జిల్లా ప్రజలందరికీ ఆపదలో అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించిన మాజీ మంత్రి కీర్తిశేషులు ముద్దసాని దామోదర్‌రెడ్డి లాంటి నాయకులు నేడు చాలా అరుదు అన్నారు. స్వర్గీయ ముద్దసాని దామోదర్‌రెడ్డిని సామాన్య ప్రజలు, కార్యకర్తలు జిల్లా టైగర్ గా పిలుచుకునే వారన్నారు. రాష్ట్రం లోనే అప్పటి కమలాపూర్ ఇప్పటి హుజురాబాద్ నియోజకవర్గానికి గుర్తింపు తెచ్చిన ఘనత దామోదర్‌రెడ్డి కే దక్కుతుందన్నారు. 4సార్లు 20సంవత్సరాలపాటు వరుసగా ఎంఎల్ఏ గా, 3సార్లు మంత్రిగా పనిచేసి అన్ని రంగాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు, కమలాపూర్ నియోజకవర్గ అభివృద్ధికీ విశేషంగా దామోదర్‌రెడ్డి కృషి చేశారని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని కొనియాడారు. దామోదర్‌రెడ్డి లేని లోటు తీర్చలేనిది అని ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రామారావు కోరారు. నా విన్నపం మేరకు అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని 2000సం.మే నెల 12వ తేదీన కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలోని మా స్వగ్రామం వన్నారం గ్రామానికి దామోదర్‌రెడ్డి రప్పించి ప్రధాన హైవేగా గట్టుదుద్దెనపల్లి నుండి మా వన్నారం గ్రామం మీదుగా



ఏరడపల్లి, ఆర్కండ్ల, గంగారం, ఎల్బాక, గ్రామాల నుండి చల్లూర్ గ్రామం వరకు 14కీమీ బీటీరోడ్ నిర్మాణం మంజూరు చేయించి పూర్తి చేయించారని రామారావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**ఎలిగేడు, ప్రభాతవార్త :** బహిరంగ చర్చకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ నాయకులను పలు గ్రామాల్లో సుల్తానాబాద్ సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ ఆదుపులోకి తీసుకొని ధర్మారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మండల అభివృద్ధి పై కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకుల మధ్య గత కొంతకాలంగా సవాళ్లు ప్రతి సవాళ్ల పర్వం నడుస్తుంది ఏప్రిల్ 9న ఎలిగేడు బహిరంగ చర్చకు మేము సిద్ధమని కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు మేము కూడా సిద్ధమని సవాల్ విసరడంతో ఎలిగేడులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అభివృద్ధిపై చర్చకు వచ్చే సమయంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ధర్మారం పోలీస్ స్టేషన్ తరలించడం ఏమిటాని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నిస్తే ప్రశ్నించే గొంతులను టిఆర్ఎస్ ప్రభుత్వం పోలీఉల చేత అణిచివేస్తుందని ఆరోపించారు. సర్పంచులు ఏ.వెంకటేశ్వరరావు ,సింగిరెడ్డి ఎల్లవ్వ, రాజేశ్వర్‌రెడ్డి, దుగ్యాల శ్వేత, సంతోష్‌రావు, కాంగ్రెస్



మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు రామచంద్రరావు, అమ్ముల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, తిరుమలరెడ్డి, గోదల వెంకటరెడ్డిలను అరెస్టు చేసి ధర్మారం పోలీస్ స్టేషన్లో ఉంచారు.

## ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి బైఠాయింపు

**- పెండ్లి చేసుకోవాలని నిరసన**

**- ఎట్టకేళకు ఒక్కటైన ప్రేమ జంట**



**ముత్తారం, ప్రభాతవార్త.**

ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు బైఠాయించిన ఘటన ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పల్లకొండ పుష్ప అదే గ్రామానికి చెందిన పొలిశెట్టి రాకేష్‌లు గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే వీరిద్దరూ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. వీరు కులాలు వేరు కావడంతో పెద్దలు అంగీకరించకపోవడంతో ప్రియురాలు పుష్ప ప్రియుడు రాకేష్ ఇంటి ముందు బైఠాయించి పెళ్లి చేసుకోవాలంటూ ఆదివారం నిరసన తెలిపింది. రాకేష్‌నే పెళ్లి చేసుకుంటానంటూ పుష్ప బీష్మించుకు కూర్చుంది. దీంతో విషయం తెలుసుకున్న ఎస్ఐ బేతి రాములు సదరు యువతీ పుష్ప, పోలిశెట్టి రాకేష్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. కాగా ఎట్టకేళకు వీరిద్దరూ ఒక్కటయ్యారు.

## చుక్కలు చూపిస్తున్న భానుడు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఎండకాలం మొదలైన మొదట్లోనే భానుడు చుక్కలు చూపిస్తున్నాడు. ఉదయం 9గంటల దాటాకనే భానుడు భగభగమంటున్నాడు. ఉదయం నుంచి మొదలు కొనసాగి సాయంత్రం 5గంటల వరకు సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. పెరిగిన ఉష్ణోగ్రతలు, దంచికొడుతున్న ఎండలతో జిల్లాలోని ప్రజానీకం ఉక్కబోతతో ఉక్కిరి బిక్కిరవుతున్నారు. దేశ వ్యాప్తంగా ఎండ తీవ్రత పెరిగే అవకాశం ఉందని మరో వైపు వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలు ఎండ వేడిమిని తట్టుకునేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సలహాలు ఇస్తున్నారు. కేవలం అవసరముంటేనే ఇండ్లలో నుంచి బయటకు రావాలని, అనవసరంగా బయటకు వచ్చి భానుడి ప్రతాపానికి ఇబ్బంది పడొద్దని సూచిస్నుఆ్నరు. ఎండ తీవ్రతకు బయటకు వచ్చే టప్పుడు గొడుగు, లేకా టోపీ ధరించాలని, ఒక వాటర్ బాటిల్ వెంట తీసుకెళ్లాలని సూచిస్తున్నారు. అయితే ఎండకాలం మొదట్లోనే పరిస్థితి ఇలా ఉంటే రానున్న రోజుల్లో మరి ఎలా ఉండనుందో.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు

**- పాల్గొన్న ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త :



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలంలో ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటూ ప్రార్థనలు జరపడం శుభపరిణామం అన్నారు. అల్లా దేవుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పులి రేణుక సత్యం, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టె ప్రభాకర్, ఈశ్వర్, దారం చంద్రం, తిరుపతి, ముస్లిం నాయకులు సలీం, హైదర్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు బోధనలు ఆదర్శనీయం, ఆచరణీయం



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండల కేంద్రంలోని విశ్వాస జీవిత ప్రార్థన మందిరంలో ఆదివారం రోజున ఈస్టర్ శుభదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ గీకురు రవీందర్ హాజరై మాట్లాడుతూ మానవుల పట్ల కరుణ, అంతులేని సహనం, అవధులు లేని త్యాగం, ఆకాశమంత ప్రేమ, శాంతి ప్రబోధనల సమాహారమే దైవంశ సంబూతుడైన యెహోవా జీవితమన్నారు. నేటి ప్రపంచ శ్రేయస్సు కోసం కరుణామయుని త్యాగం, త్యాగం, శాంతిమార్గం సర్వ మానవాళికి ఆచరణీయమని, క్రీస్తు ప్రభోదనలు సమాజహితమన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులందరికి ఈస్టర్ శుభదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రార్థనా మందిర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.




# రామగుండం బిఆర్ఎస్ లో ఎవరిదారి వారిదే..!

పెద్దపల్లి జిల్లా బ్యూరో - ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలోని అధికార బిఆర్ఎస్ పార్టీలో నాయకులు, ఎమ్మెల్యే ఎవరిదారి వారిది అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. రామగుండం ఎమ్మెల్యే కొరుకంటి చందర్ తనదైన శైలిలో ఇప్పటినుండే ప్రచారంలో నిమగ్నమైపోగా మరికొంతమంది బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశించే నాయకులు వారి దారిలో వారు పయనిస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఫంక్షన్‌హాల్స్ లో వారి అనుచరులతో సమావేశాలు ఏర్పాటు చేసుకుం టున్నారు. వీరిలో ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకుడు పాతిపెల్లి ఎల్లయ్య వర్గం ఎమ్మెల్యే చందర్‌వర్గంతో సంబంధం లేకుండా వారి అనుచరులతో సమావేశాలు ఏర్పాటు చేసు కుంటున్నారు. పోటీపోటిగా బిఆర్ఎస్ నాయకులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవటంతో కార్యకర్తలు ఎటువెళ్లాలో తెలియక తికమక పడుతున్నారు. వీరి మధ్య చీలికల వ్యవహారం మరోపార్టీకి లాభం చేకూరేలా ఏర్పడింది.

# మసీదు కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం వినతి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం లక్కేపూర్ గ్రామంలోని మసీదు కాంపౌండ్ వాల్, గేట్ నిర్మాణానికి నిధలు మంజూరు చేసేలా చూడాలని ఆదివారం మైనారీ సెల్ నాయకులు ఎమ్మెల్యే శ్రీదర్‌బాబుకు వినతి పత్రం అందించారు. మసీదుకు కాంపౌండ్‌వాల్, గేట్ లేకపోవటంతో ముస్లింలు ఇబ్బందులకు గురవుతున్నారని వారి సమస్య పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి సల్మాన్,చాంద్‌మియా, అంకూస్, రఫీక్, తహేర్, గౌస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రాకేశ్, అధికార ప్రతినిది రాజు, ఇసంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను సన్మానించి దళితసంఘం నాయకులుమంథని పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి రూజ10లక్షలు నిదులు కేటాయించటం పట్ల ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును ఆదివారం అంబేద్కర్ సంఘం నాయకుడు నక్క రవి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్స రాల నుండ భవననిర్మాణం కోసం తాము చూస్తున్న ఎవరూ నిధులు కేటాయించలేదని తమకు భవననిర్మాణానికి అడిగిన వెంటనే నిధుల కేటాయించిన శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, అదికార ప్రతినిధి ఏలు ్ల రాజు, మంథని రాకేశ్, లైశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు వరం మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్

## -జిల్లా పోస్టల్ ఇన్స్పెక్టర్ మోహన్

రామగిరి, ఏప్రిల్09, ప్రభాతవార్త



భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మాల్ సేవింగ్స్ స్కీమ్ మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ అని పెద్దపల్లి జిల్లా పోస్టల్ ఇన్స్పెక్టర్ మోహన్ ఆదివారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సెంటీనరీకాలనీలోని సబ్ పోస్టల్ కార్యలయంకు వచ్చారు. ఈసందర్భంగా సబ్ నంరేద్రచారీతో కలిసి మాట్లాడారు. భారత ప్రభుత్వం మహిళాల కొరకు ప్రత్యేకంగా ప్రవేశ పెట్టిన పథకం మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ అని అన్నారు. దీనిని మార్చి31 నుంచి అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పథకం ప్రధాన లక్ష్యం మహిళలను చిన్న మొత్తాలల్లో ఆర్థికంగా పెట్టుబడి చేసేలా పోత్సహించడం ఈ పథకం లక్ష్యమన్నారు. ఈపథకం ద్వారా తెరవబడిన ఖాతా సింగిల్ హోల్డర్ మాత్రమే ఉంటుందన్నారు. పోస్టు ఆఫీస్ లేదా ఆథరైజ్ బ్యాంక్‌లో తెరవచ్చు అన్నారు. ఈ పథకం తక్కువ కాల వ్యవధి డబ్బు డిపాజిట్ చేస్తే ఎక్కువ వడ్డీ అందించడం ఈ పథకం ప్రత్యేకత అన్నారు. ఈసదవకాశంను వినియోగించు కోవాలన్నారు. ఏదైన వివరాలు కావాలంటే సెంటీనరీకాలనీ సబ్ పోస్టాఫిసులో సంప్రదిం చాలన్నారు. ఈకార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు వనం రవీందర్ రావు, తదితరులున్నారు.

# మంథనిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

మంథని - ప్రభాతవార్త



ఈస్టర్ పండుగను పురస్కరించుకుని మంథని పట్టణంలోని సీయోను ప్రార్థనా మందిరంలో ఆదివారం ఘనంగా ఈస్టర్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాస ్టర్ వల్లూరి ప్రభాకర్ క్రీస్తు పునరుద్దానం గురించి వివరిం చారు. యేసుక్రీస్తును శిలువవేసిన మూడవరోజు ఆదివారం సమాధి నుండి లేవటం చారిత్రక ఘట్టమని ఆయన తెలిపారు. పాపక్షమాపణ కోసమే యేసుక్రీస్తు శిలువ మరణం పొందాడన్నారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు యేసుక్రీస్తు అనుసరించిన బోధనలు మానవులందరు అనుసరించదగినవన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు రెవరెండ్ వాసాల జాన్, సంఘం పెద్దలు అంకరి కుమార్, జోసెఫ్, రణవీర్ ప్రసాద్, సదానందం, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్‌కు సర్పంచ్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

మండలంలోని అడవి శ్రీరాంపూర్ పంచాయతీ 5వ వార్డు సభ్యుడు సోమిడి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ ఆదివారం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. ఆయన వెంట 12వ వార్డు సభ్యులు భోగం మల్లీశ్వరీ శ్రీనివాస్ ఉన్నారు.

# అనాథలకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిది

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




అనాథలకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిదని 18వ డివిజన్ కార్పొరేటర్ బాదె అంజలీ దేవీ పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని అమ్మపరివార్ అనాథ పిల్లల ఆశ్రమంలో యైటింక్లయిన్‌కాలనీ పాత్రికేయుడు ఆరె శివ కుమార్ సౌజన్య దంపతుల కుమారుడు నవతేజ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి 18వ డివిజన్ కార్పొరేటర్ బాదె అంజలి దేవీ పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండి.ఫయాజ్, పోతుల రాజమల్లు, మల్లెపల్లి సంపత్, బాదె రాము, మంథని అనిల్ కుమార్, గోదారి సందీప్, పెరుక మహేష్ తదితరులున్నారు.

# మహానీయుల విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

మంథని - ప్రభాతవార్త



మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్, మహాత్మాజ్యోతిరావు ఫూలే విగ్రహాలను ఈనెల 11న అవిష్కరించనుండగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ జడ్పీచైర్మన్ పుట్ట మదు తో అవిష్కరించబడే ఈ మహానీయుల విగ్రహాల అవిష్కరణలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు విజయ్‌కుమార్, తిరుపతి, సాగర్, శేఖర్, నర్సింగ్, సాగర్ తెలిపారు.

# బక్కయ్యను పరామర్శించిన చల్లా నారాయణరెడ్డి

మంథని రూరల్ ,ప్రభాతవార్త



మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పర్శ బక్కయ్య మామ పులి హన్మయ్య ఇటీవల మృతిచెందగా ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పరామర్శించారు. తన చిన్ననాటి మిత్రుడు బక్కయ్య మామ మరణించటం పట్ల ఆయన సంతాపం వెలిబుచ్చారు, ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# రేపు సెంటీనరీకాలని వార సంత వేలంపాట

రామగిరి, ఏప్రిల్09, ప్రభాతవార్త



మండలంలోని పన్నూరు పరిధిలోని సెంటీనరీకాలని వారసంత 2023-2024 సంవత్స రంకు గాను వేలం బహిరంగ వేలంపాటును రేపు మంగళవారం పంచాయితీ కార్యాలయ ఆవరణలో నిర్వహించడం జరుగు తుందని గ్రామ సర్పంచ్ అల్లం పద్మ తదివారం సాయంత్రం తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనే వారు డిపాజిట్ రూ.15వేలను సర్పంచ్/గ్రామ కార్యదర్శ్/ పేరున డిడ్/నగదు గంట ముందు చేల్లించాలన్నారు. మిగిలిన మొత్తంలో 50శాతం మూడు రోజులో చెల్లించాలన్నారు.అలాగే మిగిలి మొత్తం వాయిదాల పద్ధతిలో చెల్లించాలన్నారు. అలాగే సంబంధిత కాంట్రాక్టర్ నియమంబంధలను పాంటిచాలన్నారు. లేనిచో కాంట్రాక్టు రద్దు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈవేలంపాటలో గ్రామస్తులు పాల్గొనడంకు అర్హులని అన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

**కథలాపూర్, ప్రభాతవార్త**

మండలంలోని పోతారం గ్రామంలో అన్నారపు నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో, తాండ్రియాల గ్రామానికి చెందిన గడ్డం గంగారెడ్డి, బొమ్మెన గ్రామంలో పిడుగు దేవన్న, ఊరుమల్ల అనంతలక్ష్మిఇలు ఇటీవల మరణించారు. కాగా వారి కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సర్పంచ్ ధర్మపురి జలేందర్, వసంతనరేందర్‌రెడ్డి, ఎంజి.రెడ్డి, లావణ్యతిరుపతి, ఎంపీటీసీ రమేష్‌గౌడ్, నాయకులు పిట్టల రాజం, గుణాకర్‌రెడ్డి, అన్నారపు మల్లేశం, రమేష్,అరుణ్, శ్రీనివాస్, వెంకటేష్, జలేందర్, సంజీవ్, జనార్ధన్, మహేష్, గంగారావు, ఆదిరెడ్డి, అజయ్, వినయ్, శశి, వినోద్, జలేందర్, శ్రీనివాస్, ప్రకాష్,ప్రశాంత్, మహేంధర్, రాజేందర్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, ఆనంద రెడ్డి, సంజీవ్, కిషన్, శ్రీనివాస్,



జగన్, గంగాధర్,గోవర్ధన్ ప్రసాద్, నర్సయ్య, గంగారెడ్డిలున్నారు.

## బల్మూరి వెంకట్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



**ప్రభాతవార్త, ఇల్లందకుంట :**

ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బల్మూరి వెంకట్ చిత్రపటానికి ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ మొన్న జరిగిన పదవ తరగతి హిందీ పరీక్షా పేపర్ లీకేజీలో బీఆర్ఎస్, బీజేపి కలిసి ఆడిన నాటకంలో కమలాపూర్ ఎం.జే.పి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న దామెర మండలంలోని సీతారామపురంలో నిరుపేద కుటుంబానికి చెందిన హరీష్ యాదవ్ అనే విద్యార్థిని బలిపశువుని చేసి పరీక్షలు రాయనీయకుండా ఐదు సంవత్సరాలు డిబార్ చేయడంపై స్పందించిన రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బల్మూరి వెంకట్ విద్యార్థి ఇంటికి వెళ్లి పరిమర్శించి, విద్యార్థికి న్యాయం చేస్తానని చెప్పి, తెలంగాన హైకోర్టులో హౌసింగ్ మోషన్ పిటిషన్ వేసి, డిబార్ను రద్దు చేయించి, పరీక్షలు వ్రాసే విధంగా ఆర్డరు ఇప్పించి, అట్టి విద్యార్థి భవిష్యత్తును కాపాడారని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని నిరుద్యోగుల, విద్యార్థుల కోసం ప్రభుత్వంపై ప్రశ్నించే ఏకైక విద్యార్థి నాయకుడు బల్మూరి మాత్రమేనని ఈ సంఘటనతో నిరూపితమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, అరెల్లి రమేష్ గౌడ్, మోహన్‌రెడ్డి, గుండారపు సాయికుమార్, జిల్లేల సందీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మారేపల్లి వంశీ, కళ్లెం అజయ్ రెడ్డి, బుర్ర శరత్, పరకాల అనిల్, అల్లకొండ ప్రశాంత్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు రౌతు రాజు, అమృత, శివ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చను భగ్నం చేసిన పోలీసులు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండల అభివృద్ధిపై కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల మధ్య సవాళ్ల ప్రతి సవాళ్ల పర్వం కొంతకాలంగా నడుస్తుంది పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మండలానికి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఇటీవల పాదయాత్ర చేసిన మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆరోపణలు చేయడంతో టిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి మాజీ ఎమ్మెల్యేలకు చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. దానికి ప్రతి సవాలుగా కాంగ్రెస్ నాయకులు ఏప్రిల్ 09 ఆదివారం ఎలిగేడు అంబేద్కర్ చౌరస్తా వద్ద బహిరంగ చర్చకు తాము సిద్ధమని ప్రకటించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బహిరంగ చర్చకు అనుమతి లేదని పోలీసులు టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులకు సమాచారం ఇచ్చిన పోలీసుల కళ్ళు గప్పి అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకోవడంతో సుల్తానాబాద్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ,టిఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకొని జూలపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. బహిరంగ చర్చకు సిద్ధమైన కాంగ్రెస్



నాయకులను పోలీసులు తీసుకొని ధర్మారం పోలీస్ స్టేషన్కు తరలించారు. అభివృద్ధిపై ఇరు పార్టీల నేతలను పోలీసులు అరెస్టు చేయడంతో బహిరంగ చర్చ భగ్నం అయింది అభివృద్ధిపై చర్చ వేదిక ఉంటుందో లేదో వేచి చూడవలసిందే.

# మర్రిపల్లిలో పోలీస్ మీకోసం కార్యక్రమం



**వేములవాడ, ప్రభాతవార్త :**

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ మండలం మర్రిపల్లి గ్రామంలో పోలీసు మీకోసం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ భన్సీలాల్, ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలు, దొంగతనాలు, మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ అవగాహన, సీసీ కెమెరాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సింగిల్ విండో ఆర్థిక సహాయం



**చొప్పదండి ప్రభాతవార్త:**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చొప్పదండి సభ్యుడైన భూపాలపట్నం గ్రామానికి చెందిన నాంపెల్లి అంజయ్య అనారోగ్యంతో మరణించినందున అతని కుటుంబ సభ్యులను పరామర్శించి సోసైటి తరుఫున పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సంఘం అద్యక్షులు వెల్మ మల్లారెడ్డి, ఉపాధ్యాక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్ నాంపెల్లి మల్లయ్య లు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కల్లెం తిరుపతిరెడ్డి నాయకులు ఏలేటి తిరుపతిరెడ్డి, మునిగాల చందు, ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, నాంపెల్లి శ్రీనివాస్, శనిగరం నాగయ్య, ఏలేటి రవీందర్, నాంపెల్లి అంజయ్య, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**చొప్పదండి ప్రభాతవార్త:**

రజక సంఘం ఆద్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలను నిర్వహించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని రజకులందరు వారి ఇండ్ల నుండి పోచమ్మ బోనాలను తెలంగాణ సాంప్రదాయ బద్దంగా పోచమ్మ బోనాలను అలంకరించుకుని వేప కొమ్మలను చుట్టి పలువురు మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరెగింపుగా పురవీదుల గుండా వచ్చారు. ఈ సందర్భంగా బైండ్ల వాళ్ల డప్పుల చప్పుల్లతో అమ్మవారిని కొలుస్తుండగా బారీ ఊరెగింపు కొనసాగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం కుల పెద్దలు పలువురు మహిళలు పాల్గోన్నారు.

## సైనిక మిత్రుడికి ఘన సన్మానం



**చొప్పదండి ప్రభాతవార్త:**

నావిశిఆర్మీలో 20 ఏళ్ల పాటు సైనికుడిగా సేవలు అందించి ఇటీవల రిటైర్‌మెంట్ తీసుకున్న చొప్పదండి పట్టణానికి చెందిన మరిమడ్ల మల్లేశం అతని 1998-99 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి మిత్రబృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు శ్రీకాంత్, జి. శ్రీను, వై. శ్రీను, రాము, వెంకటస్వామి, ఏ. సురేష్, ఎం. శ్రీను, ఎస్.శ్రీను, మహేందర్, మల్లేష్, చందు, అంజయ్య, డి. రాజు, సాయిబాబు తదితరులు పాల్గోన్నారు.

# బీజేపీలో చేరిన పామునూరు బీఆర్ఎస్ కార్యకర్తలు



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పామునూరు గ్రామానికిచెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శామీర్‌పేటలోని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో ఆయన నివాసంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఈటెల బీజేపీ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతీ కార్యకర్త బీజేపీ పథకాలను అలాగే కేసీఆర్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజయ్య చేస్తున్న అవినీతి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈసందర్భంగా బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తమ గ్రామంలో ఎమ్మెల్యే రాజయ్య ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడం వలన ఎమ్మెల్యే అవినీతి పాలనకు విసిగిపోయామని తెలిపారు. బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం గడ్డమీద కాషాయజెండా ఎగురవేయాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలు అంతా ఇంతా కాదని, ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. ఒక ఎమ్మెల్సీ ఒక ఎమ్మెల్యే ఆ ఇద్దరి చేతుల్లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం బందీఖానా అయ్యిందన్నారు. ఆ ఇద్దరికి స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజలు స్వస్తిపలికే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బీజేపీలో చేరిన వారికి సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ లో చేరినవారిలో గ్రామ బీఆర్ఎస్ వార్డుసభ్యులు ఎలగందుల అశోక్, కొలిపాక మహేందర్, బత్తిని సాంబరాజు, బత్తిని నాగరాజు, బత్తిని శ్రీకాంత్, బత్తిని శివప్రసాద్, కేషోజు శివసాయి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీజేపీ సోషల్‌మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగాల కార్తిక్‌రెడ్డి, శక్తికేంద్ర ఇన్‌చార్జి తాళ్లపల్లి కిషోర్, బూత్ అధ్యక్షులు ఒగ్గు సాంబరాజు, బల్లరాజు, తాళ్లపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పెసరు సారయ్యకు భారత్‌సేవారత్న అవార్డు



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**
ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన పెసరు సారయ్యకు భారత్ సేవారత్న అవార్డు రావడం జరిగింది. ఈసందర్భంగా ఆదివారం జైభారత్ పరపతి సంఘం ఆధ్వర్యంలో స్థానిక మాగార్డెన్‌లో సారయ్యను సన్మానించారు. ఈ సందర్భంగా సారయ్య మాటాడుతూ నేషనల్ స్పోర్ట్స్ ఫిజికల్ పిట్నెస్‌బోర్డు ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వారిలో కొంత మందిని గుర్తించి భారత్ సేవారత్న అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర క్రీడామంత్రి ఎస్‌హెచ్‌పాడి రీచో ఎన్ఎస్ఎస్ పీబీ అధ్యక్షులు నేషనల్ స్పోర్ట్స్ ఫిజికల్ ఫిట్నెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రొ.సందీప్ భల్లా వారి ఆధ్వర్యంలో అవార్డును తీసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈసందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. తాను గత 25సంవత్సరాల నుంచి కరాటేతోపాటు వివిధ క్రీడల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. తనకు అవార్డు రావడం తనపై మరింత భాధ్యతను పెంచిందన్నారు. తనకు ఈ అవార్డు రావడానికి సహకరించిన ఘన్‌పూర్ మిత్రులకు, పెద్దలకు సారయ్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు యంజాల ప్రభాకర్, కండక్టర్ యాదగిరి, గడ్డం హరిప్రసాద్, ఎండి. ఖలీమ్, పెండ్యాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం ఖర్చులకోసం ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే



**జఫర్‌గడ్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**
మండలంలోని కూనూరు గ్రామానికిచెందిన అనుమాల ప్రవీణ్ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పటల్‌లో ఖరీదైన వైద్యం చేయించుకోవడం కోసం సీఎం సహాయ నిధి నుంచి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఎల్ఓసీని అందచేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.4లక్షల విలువైన సీఎంఆర్ ఎల్ఓసీని అనుమాల కనకయ్య కుమారుడు ప్రవీణ్‌కు అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సుతారి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల సంపత్, గ్రామసర్పంచ్ ఇల్లందుల కుమార్, పార్టీ ఉపాధ్యక్షుడు అనుమాల రాజు పాల్గొన్నారు.

## పీరీల స్థలం గ్రామపంచాయతీకి అప్పగింత



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**
మండలంలోని తరికొండ గ్రామంలోని పీరీలను నిలబెట్టుస్థలం అలాగే ఈద్గా జరుపుకునే స్థలాన్ని ఆదివారం సర్పంచ్ చల్లా ఉమా సుధీర్‌రెడ్డి సమక్షంలో గ్రామపంచాయతీకి అప్పగించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పీరీలను నిలబెట్టు స్థలంలో ముస్లిం సోదరులు కాంపౌండ్ వాల్ నిర్మించే ఆలోచన చేయగా గ్రామంలోని ఇతర మతస్తులు అడ్డుకున్నారు. దీంతో సర్పంచ్ చొరవతో ఇరు మతస్తుల పెద్దలతో పలుమార్లు మాట్లాడడం జరిగిందని, ఈ మేరకు అందరి అంగీకారంతో ఆ స్థలాన్ని ఆదివారం సర్పంచ్ సమక్షంలో గ్రామపంచాయతీకి అప్పగించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో ప్రతీ సంవత్సరం పీరీల పండుగను జీపీ తరుపున నిర్వహిస్తామని తెలిపారు. జీపీ తరుపున ఆ స్థలం యొక్క అభివృద్ధికి కృషిచేస్తామని తెలియచేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు బర్మరాజు, మగ్దుం, గయాస్, కాశీమ్, పిడుగుల రాజు, ఉమ్మగోని రాజు, లింగయ్య పాల్గొన్నారు.

## దేవతల పురాణపాత్రలను వివరించిన మందహెచ్చులు



**దేవరుప్పుల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలకేంద్రం కొత్తవాడలో యాదవుల హక్కుదారులు మందహెచ్చు వారు దేవతల బొమ్మలతో వివిధ దేవతలను, పురాణపాత్రలను బొమ్మలతో యాదవులకు ప్రజలకు సంస్కృతిని సాంప్రదాయాలను సూచించారు. దేవతలు, చారిత్రక సంఘటనల వినోదాలతో సహా అన్ని యాదవులకు ప్రజలకు దేవుళ్ల విశిష్ఠత తెలియచెప్పి పురాతన జ్ఞాపకాలు, ఆధ్యాత్మిక భావం పెంపొందించారు. యాదవుల ఆరాధ్య దైవం గంగాదేవి చివరి చరిత్ర కథను యాదవులు, ప్రజలు విని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య యాదవ్, ఉపసర్పంచ్ తోటకూరి దశరథ యాదవ్, వార్డుసభ్యులు యాదవ సంఘం అధ్యక్షులు తోటకూరి రామచందర్ యాదవ్, సంఘంనాయకులు కాసాని సత్తయ్య, తోటకూరి పాండు , పులిగిల్ల పెద్దాపురం రాసాల బయ్యాలు, తోటకూరి మహంకాళి, తోటకూరి దూడయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**దేవరుప్పుల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో గత వారం రోజుల క్రిత రెడ్డిరాజుల రాములు అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు పెద్దికృష్ణమూర్తి ఆదివారం వారి కటుంబ సభ్యులను పరామర్శించి రూ.3వేలు ఆర్థిసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి భూక్య మల్లేశ్‌నాయక్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బోనగిరి యాకస్వామి, సీనియర్ నాయకులు గోలి కృష్ణారెడ్డి, రెడ్డిరాజుల రమేష్, వల్లపు రవి, నడిదే చలమారెడ్డి రెడ్డిరాజుల ఎల్లప్ప, ఉప్పుల ప్రకాష్ పాల్గొన్నారు.

## గెలుపుకోసం ప్రతీ ఒక్కరు పనిచేయాలి

**పాలకుర్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**
పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి గెలుపుకోసం ప్రతీ ఒక్కరు కలిసి పనిచేయాలని పీసీసీ మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల అనుసారం పాత కమిటీలు రద్దు అయినందువలన నూతన జిల్లా మండల బ్లాక్ కమిటీలను నియమించాలని పీసీసీకి పంపించనున్నట్లు తెలిపారు. సమావేశంలో గడ్డం యాకసోమయ్య, కోడూరి మురళీధర్‌రెడ్డి, ఎండి.సలీం, గనగాని రాజేందర్, కూస భాస్కర్‌రెడ్డి, పులిగణేష్, గోనె దామోదర్‌రెడినడ, కళ్లెం పరుశరాములు, పెనుగొండ రమేష్, అనుముల మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రాజు, భాస్కర్, ఎడవెల్లి సోంమల్లయ్య, సంగి వెంకన్న, చారగొండ్ల సత్తయ్య, కమ్మగాని రాచంద్రం, కత్తుల భిక్షపతి, గుగులోతు రాములు, శ్రీధర్, శ్రీను, వీరమనేని శ్రీనివాసరావు, చెరుపల్లి నాగమణి, గాదెపాక ఎల్లయ్య, కదారి సోమయ్య, మల్లయ్య, జి.దయాకర్, కొంగరి రాములు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి

## .విజేతలకు బహుమతులు ప్రధానం

పెద్దఅడిశర్లపల్లి,9ఏప్రిల్,(ప్రభాతవార్త):
పెద్ద అడిశర్లపల్లి మండలంలోని పెద్దగట్టు గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో టిపిసిసి మెంబర్, దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్





నాయకులు కేతావత్ బిల్యానాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలైన క్రీడాకారులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు.ఈ టోర్నమెంటులో ఆయన ప్రథమ స్థానంలో నిలిచిన విజేతకు 30,116రూపాలను అందజేశారు.అనంతరం బిల్యానాయక్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి,ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా బిల్యానాయక్‌కు గ్రామ ప్రజలు ,యువకులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేపావత్ నరేందర్ నాయక్, ఎంపిటిసి రమావత్ నారాయణ, హరిలాల్ నాయక్, ద్వితీయ బహుమతి దాత అశోక్ నాయక్,మోతీలాల్‌నాయక్, ముడావత్ నెహ్రూ,నిమ్మల మురళి, రవి, ఆంజనేయులు, నరేష్,హరినాయక్, మోతిరాం, రాజు నాయక్, జైపాల్ నాయక్, పాండు, చిన్న నాయక్, శంకర్, స్థానిక మహిళలు,తదితరులుపాల్గొన్నారు.

# వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



భూపాలపల్లి, ఏప్రిల్09, (ప్రభాతవార్త)
నిరుద్యోగుల పట్ల కేసీఆర్ వ్యవహరిస్తున్న తీరు పట్ల నిరసన వ్యక్తం చేస్తూ వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంకు జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ అధ్యక్షత వహించగా నాయకులు రమేష్‌రాజు, మధుకర్‌రెడ్డి, క్రాంతి, నరేష్, కుమారస్వామి, మోహన్, శ్రీనివాస్, సంతోష్, సుధాకర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షులుగా ప్రభాకర్

భూపాలపల్లి, ఏప్రిల్09, (ప్రభాతవార్త)
జయశంకర్ భూపాలపల్లి బిసిడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టు రాచర్ల ప్రభాకర్ ఎన్నికయ్యారు. బీసీ హక్కుల కోసం గత కొంత కాలంగా పోరాడుతున్న సీనియర్ జర్నలిస్టు రాచర్ల ప్రభాకర్ సేవలను గుర్తించి గౌరవ ప్రదమైన బాధ్యతలను అప్పగించినట్లు జిల్లా అధ్యక్షుడు సామల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పావుశెట్టి శ్రీనివాస్ తెలిపారు.



# ప్రభుత్వ సంక్షేమ పధకాలను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లిరూరల్, ఏప్రిల్09, (ప్రభాతవార్త)
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ అన్నారు. భూపాలపల్లి మండలంలోని కాసీంపల్లి గ్రామంలో ఆదివారం పల్లెపల్లెకు ఓబీసీ... ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం అనేక సబ్సిడి పథకాలను అమలు చేస్తుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తాము అమలు చేస్తున్నట్లు ప్రచారం చేస్తుందని, నిధులు విడుదల చేసేదే కేంద్ర ప్రభుత్వం కాగా పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి తప్పుడు కేసులను బనాయించిందని ఆరోపించారు. బిఆర్ఎస్



ప్రభుత్వం అవినీతి అక్రమాలను నిలదీ స్తున్నందున అక్రమ అరెస్ట్‌లకు పాల్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు రవి, కంబాల రాజయ్య, మండల రఘునాథరెడ్డి, సూర మహిపాల్, నాంపల్లి కుమార్, జోడు క్రిష్ణ, కొడాలి రాజు, తోటి రాజు, బండి వెంకటేశం, అనిల్, కోమురయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ సంబంధిత కరపత్రాలు ఆవిష్కరణ

మల్లాపూర్ - (ప్రభాతవార్త :



ఈనెల 12న తిమ్మాపూర్ తండాలో ప్రపంచ మేధావి భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు సంబంధించిన కరపత్రంను మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకుడు ఎర్ర రమేష్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇట్టి విగ్రహావిష్కరణకు మల్లాపూర్ మండలం నుండి వందలాదిగా అంబేద్కర్ వాదులు, సమతావాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలుక కమలాకర్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, బొడ ప్రశాంత్, చిట్యాల నవకాంత్, బాలరాజ్, మేకల సతీష్, జంగం దినేష్, దళితరాజు, మోతె రమేష్, కడకుంట్ల వినయ్, సాహు, మామిడి చిన్నగంగనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను అయోమయానికి గురి చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

భూపాలపల్లి, ఏప్రిల్09, (ప్రభాతవార్త)
సింగరేణి వ్యవస్థను నిర్వీర్యవరుస్తూ కార్మికులను అయోమయానికి గురి చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు, కేసీఆర్‌కు కార్మికులు తగిన గుణపాఠం చెబుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు కన్నం యుగేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థను బిఆర్ఎస్, కల్వకుంట్ల కుటుంబం లూటి చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన అనంతరం సింగరేణిలో పని చేస్తున్న కార్మికుల సంఖ్యను గణనీయంగా తగ్గించిందని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండరని, యాంత్రీకరణ జరగదని చెప్పిన కేసిఆర్ అధికారంలోకి రాగానే ముమ్మరం చేశారని ఆరోపించారు. సింగరేణిని తెలంగాణ ప్రభుత్వం చేపడుతూ కేంద్రంపై ఆరోపణలు



చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నాయకులు దొంగల రాజేందర్, బట్టు రవి, ఉనుకొండ రామక్రిష్ణ, కంబాల రాజయ్య, కుమార్, గీస సంపత్, ఇప్పంతల విష్ణు, ఐలుకోమురయ్య పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చొప్పదండి (ప్రభాతవార్త):
చొప్పదండి మండల ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు నల్లాల అఖిల్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, అఖిల్, రంజిత్, కళ్యాణ్, సంపత్, కిట్టు, మహేష్, అభి, లక్ష్మణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

శాలిగౌరారం 09 ప్రభాతవార్త

కార్యకర్తలు కలిసికట్టుగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ అధ్యక్షతన ఆదివారం మండల కేంద్రంలోని సిఎంఆర్ పంక్షన్‌హాల్లో మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సన్నాహాక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కెసిఆర్ ఇంటి దగ్గర ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టింది గాక మా కార్యకర్తలను కూడా తాకట్టు పెట్టేందుకు ఎంపిటిసి, సర్పంచ్‌లను ప్రలోభ పెట్టి పార్టీలోకి వస్తే పదవులు ఇస్తామని పనులు ఇస్తానని చెప్పి పార్టీలోకి చేర్పించుకుంటున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి, స్థానిక ఎమ్మెల్యే కిషోర్‌కు తగిన బుద్ది చెప్పాలని కోరారు. పార్టీలో కొంతమంది పోయినంత మాత్రాన పార్టీకి నష్టమేమి లేదన్నారు. కష్టకాలంలో ఉన్న కార్యకర్తనే నిజమైన కాంగ్రెస్ నాయకుడని అన్నారు. మీకు ఎన్ని కష్టాలు వచ్చిన నేను ఉన్నానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిరుపారి మల్లయ్య, కార్యదర్శి బెల్లి వీరభద్రం, వైస్ ఎంపిపి భూపతి అంజయ్య, ఆకారం, బైరవుని బండ సర్పంచ్ కందాల సమరంరెడ్డి, దండ రేణుక అశోక్‌రెడ్డి, గురుజాల,



మాదారం ఎంపిటిసిలు నక్క శంకరమ్మ మల్లేష్, నోముల జనార్ధన్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు నరిగె నర్సింహా, సీనియర్ నాయకులు గూని వెంకటయ్య, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు పెరుమాండ్ల నరేష్, బిసి సెల్ మండల అధ్యక్షులు నోముల రవి, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు లోడంగి మహేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లకొండ పరమేష్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాకల సతీష్, చిత్తలూరు గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మగాని రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు బాషబోయిన అంజి, జోలం మహేష్‌యాదవ్, బెల్లి గణేష్, బొడ్డు శ్రీకాంత్, దామోదర్, నర్సింహాచారి, శ్రవణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లు ఐకమత్యంతో ఉండాలి

తిరుమలగిరి 09 ప్రభాతవార్త

ఫోటోగ్రాఫర్లు అందరూ ఐకమత్యంతో ఉండి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అమలు చేయించుకోవాలని ఫోటో అండ్ వీడియో అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఫోటోగ్రాఫర్ అసోషియేషన్ మండల నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీతో ఫోటోగ్రాఫర్లు ముందుకు వెళ్తున్నారని కాని వారి జీవితాలు మారడం లేదని చెప్పారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు అందించే సంక్షేమ పథకాలు వడ్డీ లేని రుణాలు అందించాలని కోరారు. కుటుంబ భరోసా పథకం మరణించిన ప్రతి ఫోటోగ్రాఫర్ కుటుంబానికి సహాయపడుతుందని చెప్పారు. ఇప్పటి వకరు రాష్ట్రంలో 54 మంది ఫోటోగ్రాఫర్ కుటుంబాలకు కుటుంబ భరోసా కింద ఒక్కోక్కరికి లక్ష 40 వేల రూపాయలు అందించామని చెప్పారు. ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లను గుర్తించి తమ డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని ఆయన చెప్పారు. తిరుమలగిరి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన శారాజ్ స్టూడియో యజమాని శారాజ్ కుటుంబ సభ్యులకు లక్ష 40 వేల రూపాయల చెక్కును అందజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారిలను సన్మానించారు. ఈ



కార్యక్రమంలో మున్సిపాల్టీ వైస్ చైర్మెన్ ఎస్.రఘునందన్‌రెడ్డి, ఫోటోగ్రాఫర్ అసోషియేషన్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనపర్తి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, జిల్లా అధ్యక్షులు లాలయ్య, జనగాం జల్లా మాజీ అధ్యక్షులు కామిని రాము, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, సర్వోత్తంరెడ్డి, కిష్టునాయక్, ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవ రెడ్డి జీవితం యువతకు ఆదర్శం

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 9 ప్రభాతవార్త

ఆరు పర్యాయాలు శాసనసభకు ఎన్నికై తర తమ భేదాలు లేకుండా ప్రజలకోసం తన జీవితాన్ని అర్పించిన అమరజీవి కామ్రేడ్ నర్రా రాఘవ రెడ్డి జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతయినా ఉ ందని సిపిఐఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం నర్రా రాఘవ రెడ్డి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా నార్కట్‌పల్లి మండ లకమిటి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు.కాళ్ళకు గజ్జకట్టి గోచి గొంగడేసి పల్లె పల్లె తిరుగుతూ ప్రజలను చైతన్య పరుస్తూ తిరిగేవారని అన్నారు.సాగునరు, త్రాగునీరు, విద్యుత్ కోసం పోరాటం చేశారని గుర్తుచేశారు.కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ మండల



కార్యదర్శి చెరుకు పెద్దులు, చింతపల్లి బయ్యన్న, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య,దండు రవి, భగవంత్ రెడ్డి, పనసనబోయిన సైదులు, మంద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సహకారంతో పనులు ప్రారంభం

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 9 ప్రభాతవార్త



మండలంలోని కొండపాకగూడెం, బ్రాహ్మణవెల్లెంల గ్రామాల మధ్య మట్టిరోడ్డు కొరకు భేవనగిరి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన వంతు సహకారంగా 5 లక్షల రూపాయలను శనివారం అందజేయగా వెంటనే పనులను ప్రారంభించారు.ఆదివారం రోడ్డు పనులను ప్రారంభించి సహకరించిన కోమటిరెడ్డికి ఇరు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్,వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## దేవాలయ భూముల బహిరంగ కౌలు వేలం

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 9 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం దేవాలయ వ్యవసాయ భూముల కౌలు బహిరంగ వేలంపాటను ఈ నెల 11 న గట్టుపైన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సమక్షంలో నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.గోపలాయిపల్లి, కొండపాకగూడెం,వట్టిమర్తి , మాదయడవల్లి గ్రామాల పరిధిలోని సర్వే నెం 389,390,391,392,543,544,545,546,547,88,98,137,138, 139,318,319 సర్వే నెంబర్లలో గల భూముల కౌలు వేలంపాటకు ఆసక్తి గల వారు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని అధికారులు తెలిపారు.వేలంపాటకు సంబంధించి మరిన్ని వివరాల కొరకు దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## పూలే జయంతి కో కన్వీనర్‌గా అంజయ్య

శాలిగౌరారం 09 ప్రభాతవార్త

ఈ నెల 11న నిర్వహించనున్న మహాత్మ జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలలో భాగంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న ఉత్సవాలకు ఉత్సవ కమిటీ కో కన్వీనర్‌గా రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల కేంద్రానికి చెందిన తాందారు అంజయ్యను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు అంజయ్య ఆదివారం విలేకర్లకు వెల్లడించారు.

## గ్రామపంచాయతీ భవనానికి స్థలం విరాళం

శాలిగౌరారం 09 ప్రభాతవార్త

మండలంలోని రామగిరి గ్రామానికి చెందిన చాడ ప్రమీల తన భర్త చాడ నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.5 లక్షల విలువైన 300 గజాల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. ఆదివారం సర్పంచ్ బండారు శంకర్‌కు స్థలానికి సంబంధించిన పత్రాన్ని అందజేశారు. కొంతకాలంగా గ్రామంలో నిరుపయోగంగా ఉన్న శాలిగౌరారం ప్రాజెక్టు నీటి వినియోగదారుల సంఘం భవనంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి పరిపాలనను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీలకు భవనాల కోసం నిధులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణం కోసం స్థలాన్ని విరాళంగా ఇచ్చేందుకు ప్రమీల ముందుకు రావడం అభినందనీయమని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీష్‌రెడ్డి, నిమ్మల సాయిబాబా, నర్సింహ, సత్తెనపల్లి శ్రీను, నిమ్మల శ్రీనివాస్, వీరస్వామి, కుమార్, సైదులు, వెంకన్న, పరమేష్, జితేందర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలివెళ్లిన సిపిఎం నాయకులు

తిరుమలగిరి 09 ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సిపిఐ, సిపిఎం రాష్ట్రస్థాయి సదస్సుకు తిరుమలగిరి నుండి సిపిఎం నాయకులు ఆదివారం హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ గమ్మడవెల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనురిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నరేంద్ర మోడీని గద్దె దించడం కోసం ఉభయ కమ్యూనిస్టులు ఏకమై హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నారని తెలిపారు. సదస్సుకు వెళ్లిన వారిలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి కడారి లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వనం సోమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నిర్మాల యాకయ్య తదితరులు ఉన్నారు.

## నార్కట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ



## అధ్యక్షునిగా భరత్ గౌడ్

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 9 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన జెర్రిపోతుల భరత్ గౌడ్‌ను యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా వెంట ఉంటామని అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో యూత్ కాంగ్రెస్

# రైతు బాగుంటేనే దేశాభివృద్ధి : మంత్రి కొప్పుల






**మొదటి పేజి తరువాయి..**

మేడిపల్లి మండల కేంద్రంలోని పీఎన్ఆర్ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం, నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, జడ్పీచైర్మెన్ దావ వసంతలు మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అధికారాల్లో ఉన్న రాష్ట్రాల్లో లేని పథకాలు కేసీఆర్ తెలంగాణలో ప్రవేశపెట్టారన్నారు. కా ంగ్రెస్ ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఉన్నపుడు సిలేండర్ ధర 4వందలుంటే, అప్పుడు నరేంద్రమోదీ తాము అధికారంలోకి వస్తే రూ. 2వందలు చేస్తానని అప్పుడు హామి ఇచ్చి ఇప్పుడు రూ. 12వందలకు సిలేండర్ ధర పెంచి పేద ప్రజలను గోస పెడుతున్నారన్నారు. నిజామాబాద్, కరీంనగర్‌ల ఎంపీలుగా గెలిచిన ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు కరీంనగర్, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎంపీ అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఎమె ్మల్సీ కవితను ఎంపీగా ఓడించడంతో ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కథలాపూర్, మేడిపల్లి మండల కేంద్రాల్లో ఉన్న వరద కాల్వకు రివర్స్ పంపింగ్ చేసి, వరద కాల్వలకు లిఫ్ట్ ఏర్పాటు చేసి ఆయా మండలాల్లోని చెరువులు, కుంటలు నింపుతామన్నారు. కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్, బీజేపీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని, విమర్శలు మాని నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. రూ. 7వందల 40కోట్ల నిధులతో కలిగోట సూరమ్మ చెరువు పూర్తి చేస్తామని హామి ఇస్తున్నామని, ఈ ప్రాజెక్ట్‌తో కథలాపూర్, మేడిపల్లి మండలాలు సస్యశ్యామలమౌతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేవన్నారు. కా ంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాత్రి వేళల్లో వ్యవసాయానికి కరెంట్ ఇవ్వడంతో విద్యుత్ షాక్‌లతో, పాము కాటులతో ఎంతో మంది మృత్యువాతపడ్డారని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత రాష్ట్రంలోని రైతులకు నాణ్యమైన 24గంటల ఉచిత కరెంట్ అందిస్తున్నామన్నారు. 24గంటల కరెంట్ ఇవ్వడంతో రైతుల కళ్లల్లో ఆనందాలు నెలకొన్నాయని, వ్యవసాయాన్ని పండుగ వాతావరణంలో చేస్తున్నారన్నారు. మేడిపల్లి మండలంలో ఇప్పటి వరకు సీయం రిలీఫ్ 1.20కోట్లు, అన్ని గ్రామాల్లో 11వేల 797మందికి సంవత్సరానికి 29కోట్లు, 1189మందికి కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ కింద రూ. 19కోట్లు, 11వేల 200కంటి అద్దాలు, 7కోట్ల నిధులతో మన ఊరు మనబడి, 11గ్రామాలకు పంచాయితీ అభివృద్ధి కొరకు నిధులు, 33కోట్ల గొర్రెల పంపిణీ , 201మంది రైతులకు రైతుబీమా ద్వారా 10కోట్లు, 14వేల 136మంది రైతులకు 148కోట్ల రైతుబంధు అందజే స్తున్నామన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళానికి పెద్ద సంఖ్యలో అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార ్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు, మేడిపల్లి, కథలాపూర్ మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**నూతన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం:** మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ కార్యవర్గాన్ని నియమించగా, స్థానిక పీఎన్ఆర్ గార్డెన్‌లో మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్, ఎమె ్మల్యే చెన్నమనేని రమేష్‌బాబు, జడ్పీచైర్మెన్ దావ వసంత సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ఉదిగిరి రమ్యాఆదిరెడ్డి, వైస్ చైర్మెన్‌గా లింగారెడ్డి, డైరెక్టర్‌లుగా సురేందర్‌రావు, గజిపాషా, కిషన్‌గౌడ్, సుమలతరెడ్డి, మల్లయ్యా, తిరుపతి, గణేష్,తిరుమల్, వెంకటి, రాజేందర్, రమేష్‌నాయక్, నవీన్‌రెడ్డి, శ్రీనివాస్‌లు ప్రమాణస్వీకారం చేశారు. నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.



## పోరాటం పదవుల కోసం కాదు ప్రగతి కోసం

- సిఎం కెసిఆర్ అండ, మంత్రి కెటిఆర్ మార్గదర్శకాలే ఎజెండా
- గులాబీ జెండా నీడలో కొనసాగుతా - ప్రజా ఆత్మీయ సభలో 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్

**గోదావరిఖని,ప్రభాతవార్త:** ప్రజా ప్రగతి కోసమే తప్ప తాను ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదని రామగుండం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ అన్నారు. గోదావరిఖని కల్యాణ్‌నగర్‌లో గల సుమంగళి పంక్షన్ హాల్‌లో ఆదివారం ఆయన ప్రజా ఆత్మీయ సభ నిర్వహించారు. ఆయన సతీమణి పాతపల్లి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కెసిఆర్, కెటిఆర్ మార్గదర్శకంలోనే తాను పని చేస్తున్నానని, గుండె ఉన్నంత కాలం గులాబీ జెండాను వదిలేది లేదని, పార్టీలు ఫిరాయించేది లేదని, ప్రజల ప్రగతే పాతపల్లి ఎల్లయ్య మార్గమని స్పష్టం చేశారు. కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్‌గా తన భార్య లక్ష్మి పని చేస్తుందని, తాను మూడు పర్యాయాలు ఇదే డివిజన్‌కు కార్పొరేటర్‌గా పని చేయడం జరిగిందని అన్నారు. అసెంబ్లీ, కార్పొరేషన్ ఏ బాధ్యతైనా కెసిఆర్ కనుసన్నల్లో కెటిఆర్ ఆదేశాల మేరకు పని చేస్తానని అన్నారు. ఆ ఆత్మీయ సభ జరగకుండా అడ్డుకోవాలని చూసిన నాయకులను, అవినీతి పరులను కాదని సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో గులాబీ జెండాను ఎవరు వదలవద్దని, ప్రతీ ఒక్కరికి సంక్షేమం భరోసా, ప్రజలకు బతుకు కోరుకునే పార్టీ బిఆర్ఎస్సేనని, ప్రతీ ఒక్కరు దీన్ని గుర్తించాలని అన్నారు. సంక్షేమ, సమాజ స్థాపన కోసం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఎల్లయ్య సూచించారు. ఆయనతో పాటు ఆయన సతీమణి, కార్పొరేటర్ లక్ష్మి ,్మ వందలాది మంది మహిళలు, కార్మికులు పాల్గొన్నారు.



## నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సిఎంఆర్ఎఫ్

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**వెల్గటూర్,ప్రభాతవార్త:** నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో భరోసా కల్పిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన 52 మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి రూ.15.36 లక్షల విలువ గల చెక్కులు,మొక్కట్రావుపేట గ్రామానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి క్రింద 53 మంది లబ్దిదారులకు రూ.1.59 కోట్ల చెక్కులను రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ధర్మపురి నియోజకవర్గంలో 26 వేల కుటుంబాలకు రూ.69 కోట్లు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించామని అన్నారు.అదే విధంగా మొక్కట్రావుపేట గ్రామానికి సిఎం కెసిఆర్ ఆశీర్వాదంతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి క్రింద అందరికీ న్యాయం చేశామని గుర్తు చేశారు.ఇటీవల అర్హులైన 461 మందికి ఒక్కరికి రూ.3 లక్షల చొప్పున పరిహారం అందజేశామని తెలిపారు.రాబోయే రోజుల్లో సిఎం కెసిఆర్‌కు బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మిలింగయ్య,జెడ్పిటిసి బి.సుధారామస్వామి,ఎఎంసి పత్తిపాక వెంకటేష్, సర్పంచ్ యాగాండ్ల తిరుపతి,ఎండి రియాజ్,చల్లురి రామచంద్రంగౌడ్, సింహాచలం జగన్,జూపాక కుమార్, ముగల సత్యం,పెద్దూరి భరత్,యేలేటి కృష్ణరెడ్డి, తహశీల్దార్ రమేష్,ఎంపిడివో సంజీవరావు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నకు వెండి శతగోపం అందజేసిన భక్తుడు



**మల్యాల,ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంకు ఆదివారం రోజు మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మాజీ ఆలయ ధర్మకర్త పోచమల్ల ప్రవీణ్‌కుమార్ తన కుమార్తె అక్షయ జన్మదిన పురస్కరించుకొని,355 గ్రాముల వెండితో తయారు చేసిన శఠగోపంను కానుకగా ఆలయ అధికారులు అర్చకులకు అందజేశాడు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుటుంబ సభ్యులకు అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొండగట్టు ట్రస్టు చైర్మన్ మారుతిస్వామి,ప్రధానార్చకులు జితేంద్రప్రసాద్,అర్చకులు లక్ష్మణ్‌శ్రీకాంత్ చిన్న మారుతి,ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్,టెంపుల్ ఇన్స్పెక్టర్ సంపత్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 11న నిర్వహించే మహాత్మ జ్యోతి బాపూలే జయంతి వేడుకలను జయప్రదం చేయండి

- కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఏప్రిల్ 11న నిర్వహించే మహాత్మ జ్యోతి బా పూలే జయంతి వేడుకలను ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 11న ఉదయం 10.30గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే మహాత్మ జ్యోతి బాపూలే 197వ జయంతి వేడుకలలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## ఏప్రిల్ 12న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఏప్రిల్ 12న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని సుస్థిరా ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ సంస్థలో మార్కెటింగ్ మెనేజర్ 5 పోస్టులకు ఇంటర్, డిగ్రీ అర్హతతోపాటు ఒక సంవత్సరం అనుభవం ఉన్న పురుష అభ్యర్థులు, అలాగే మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ 20 పోస్టులకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ అర్హత గల స్త్రీ, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారు హైదరాబాద్‌లో పని చేయాల్సి ఉంటుందని, ఉద్యోగ స్థాయిని బట్టి 15 నుంచి 18వేల రూపాయలు ప్రతి నెల వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల 18 నుంచి 30 సంవత్సరాల లోపు వయస్సు గల నిరుద్యోగయువతీ, యువకులు సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో పెద్దపల్లి ఐటిఐలో ఏప్రిల్ 12న ఉదయం 11గంటలకు నిర్వహించే జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 89853-36947, 9502642441లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## ముఖ్య నేతల జిల్లా స్థాయి సమావేశం




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జిల్లాలోని అన్ని మండలాల, వివిధ సంఘాల ముఖ్య నాయకుల జిల్లా సమావేశాన్ని పెద్దపల్లి ట్రినిటీ కాలేజీలో ఆదివారం నిర్వహించారు. రాబోయే మేడ జెండా కార్యక్రమం కార్యచరణ, ఇతర సమస్యలపై అన్ని సంఘాలతో చర్చించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోమల శ్రీనివాస్, అంగన్‌వాడీ, ఎఎన్ఎం, ఆశ, విఓఎ, ఆర్‌పి, ఫీల్డ్ అసిస్టెంట్‌ల జిల్లా, మండల అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.